ప్రజాశక్తి
బుధవారం 17 సెప్టెంబర్ 2025
8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

# యూరియా కోటాలో కోత

- గత ఖరీఫ్‌లో వినియోగం 37,961.97 మెట్రిక్ టన్నులు
- ఈ సీజన్‌లో ఇప్పటి వరకు సరఫరా 30,652.52 మాత్రమే

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి:** 2025-26 ఖరీఫ్ సీజన్‌లో పంటల ఉత్పత్తిలో కీలకమైన యూరియా సరఫరాలో ప్రభుత్వం కోత పెట్టింది. 2024-25 సీజన్‌లో జిల్లాలో 37,961.97 మెట్రిక్ టన్నులు వినియోగించగా, ఈ సీజన్‌లో ప్రభుత్వం 30,652.52 మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసింది. గత సీజన్‌కన్నా 7,309.45 మెట్రిక్ టన్నులు (19.25 శాతం) కోత పెట్టింది. యూరియా సరఫరాలో కోత ఎక్కువగా ఉండటంతో జిల్లా యంత్రాంగం ఎంత ప్రయత్నించినా క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూన్ నుంచి సెప్టెంబర్ మొదటివారం వరకు యూరియా కోసం పిఎసిఎస్‌ల వద్ద రైతులు బారులు తీరారు. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడ్డా వినియోగానికి అవసరమైన మొత్తంలో యూరియా అందలేదని పలు ప్రాంతాల్లో రైతులు ఆందోళనలకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సీజన్‌లో జిల్లాలో అత్యధికంగా 1,50,717 హెక్టార్లలో వరి, 1,527 హెక్టార్లలో చెరకు, (మిగతా 2లో)

**ఖరీఫ్ సీజన్ ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు యూరియా సరఫరా ఇలా**

| నెల | 2024-25 మెట్రిక్ టన్నులు | 2025-26 మెట్రిక్ టన్నులు | ఎక్కువ + | తక్కువ - |
|---|---|---|---|---|
| ఏప్రిల్ | 8,885.97 | 4,825.67 | - 4,060.3 | |
| మే | 3,494 | 1,369.9 | - 2,124.1 | |
| జూన్ | 1,860 | 3,679 | + 1,819 | |
| జులై | 8,512 | 3,717 | - 4,795 | |
| అగస్టు | 6,927 | 6,970 | +43 | |
| సెప్టెంబర్ | 8,283 | 10,091 | + 1,808 | |
| **మొత్తం** | **37,961.97** | **30,652.52** | **- 7,309.45** | |

# వసూళ్లు ఘనం... సేవలు శూన్యం

- భారంగా మార్కెట్ కమిటీ సెస్
- 2025-26 లక్ష్యం రూ.54 కోట్లు
- గతేడాదికన్నా రూ.7.47 కోట్లు అదనం
- ఏడేళ్లుగా నిలిచిపోయిన డొంక రోడ్ల అభివృద్ధి

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి**

వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాల ద్వారా వస్తున్న కోట్ల రూపాయల సెస్ ప్రభుత్వ ఖజానాకు వెళ్లిపోతోంది. ఆ నిధులను తిరిగి సంబంధిత శాఖకు విడుదల చేయకపోవడంతో వ్యవసాయ మార్కెట్ కమిటీలు నీరసించి పోతున్నాయి. రైతులకు అందాల్సిన సేవలు, చేయాల్సిన కనీస అభివృద్ధి కుంటుపడుతోంది. గత ప్రభుత్వ హయాంలో రెండు శాతానికి పెంచిన సెస్‌ను తిరిగి ఒక శాతానికి తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా 2025-26 ఆర్థిక సంవత్సరంలో సెస్ లక్ష్యాన్ని మరింతగా పెంచడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది.

**2025-26 లక్ష్యం రూ.54 కోట్లు**

గత ప్రభుత్వం ధాన్యంపై ఒక శాతం ఉన్న సెస్‌ను రెండు శాతానికి పెంచింది. కూటమి ప్రభుత్వం తిరిగి సెస్‌ను ఒక శాతానికి తగ్గిస్తామని చెప్పినా ఆచరణకు నోచుకోలేదు. ఈ మేరకు ధాన్యం విక్రయించిన రైతులపై సెస్ భారం పడుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కృష్ణాజిల్లాలో మార్కెట్ కమిటీల సెస్ వసూళ్ల లక్ష్యం (మిగతా 2లో)

# వణుకుతున్న న్యూ ఆర్ఆర్‌పేట

ఖాళీ స్థలాల్లో బ్లీచింగ్ చల్లుతున్న పారిశుధ్య కార్మికులు

- అతిసారకు తోడు విష జ్వరాలు
- అపరిశుభ్ర వాతావరణం
- దెబ్బతిన్న పైపులైన్లు

**ప్రజాశక్తి-విజయవాడ:** న్యూ ఆర్ఆర్‌పేట వణికిపోతోంది. అతిసారకు తోడు విష జ్వరాలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మంగళవారం నాటికి కేర్‌అండ్‌షేర్ వైద్యశిబిరం ఏర్పాటు చేసి ఎనిమిది రోజులైంది. జిజిహెచ్, కేర్ అండ్ షేర్ వైద్యశిబిరంలో రెండు చోట్ల 30కు పైగా అతిసార కేసులున్నాయి. వైద్య శిబిరానికి జ్వరపీడిత చిన్నారులు క్యూ కడుతున్నారు. ఈ నెల 10 నుంచి 15వ తేదీ వరకు పలు టీమ్‌ల ద్వారా నిర్వహించిన ఇంటింటి సర్వేలో 116 జ్వరాల కేసులు నమోదయ్యాయి. డివిజన్‌లోని 16 అపార్ట్‌మెంట్స్ (ప్రతి అపార్ట్‌మెంట్‌కు 32ప్లాట్స్) మధ్య ఖాళీస్థలాలన్నీ దుర్గంధపూరిత వాతావరణం నెలకొంది. దీని వల్ల అతిసార, విషజ్వరాల కేసులు అంచనాకు మించి గత పది రోజుల నుంచి నమోదవుతున్నాయి. యుజిడి వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. ఇళ్లకు బిగించిన పైప్‌లైన్లు దెబ్బతిన్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. ఇళ్లల్లో వేస్ట్ వాటర్, వ్యర్థాలు మొత్తం ఈ అపార్ట్‌మెంట్స్ మధ్యలోనే డంప్ అవుతున్నాయి. వర్షపు నీరు, ఇళ్లలోని నీరు మొత్తం పైప్‌ల ద్వారా ఈ ఆపార్ట్‌మెంట్స్ మధ్యలోనే నిలిచిపోవడంతో దుర్గంధపూరిత వాతావరణం నెలకొంది. మరొక వైపున బోర్ వాటర్ ఎరుపుగా, మడ్డిగా, తుప్పుపట్టిన వాసన వస్తున్నా ఆ నీటినే వాడక తప్పడం లేదని ప్రజలు అంటున్నారు. అతిసార బాధితులను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు పరామర్శించారు.

పైపులైన్లు లీకేజీ

... వార్తలు 5వ పేజీలో

# ఒక్క సమస్యా పరిష్కారం కాలేదు

- ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు
- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

**ప్రజాశక్తి-గన్నవరం, కంకిపాడు, ఉయ్యూరు, గుడ్లవల్లేరు, గుడివాడ, కలెక్టరేట్ (కృష్ణా)**

కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలవుతున్నా ఉపాధ్యాయులకు సంబంధించి ఒక్క సమస్యా పరిష్కారానికి నోచుకోలేదని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. విద్యారంగంలో చేపట్టిన సంస్కరణల వల్ల ఆర్థిక రంగానికి, విద్యార్థులకు జరిగిన మేలు ఏమిటో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ చేపట్టిన 'రణభేరి' జాతా మంగళవారం కృష్ణాజిల్లా గన్నవరం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యా రంగంలో సమస్యలు పరిష్కరించకపోగా ఉపాధ్యాయులను సమాజంలో దోషులుగా చిత్రీకరించే పని జరుగుతుందని మండిపడ్డారు. విద్యా హక్కు చట్టం, ప్రపంచ బ్యాంకు సాల్ట్ పథకం అమలు పేరుతో మూడో వంతు ప్రైమరీ స్కూల్స్ ఇప్పటికే సింగిల్ టీచర్ స్కూల్స్‌గా మారిపోయాయని చెప్పారు. సగంపైన హైస్కూళ్లు సింగిల్ సబ్జెక్టు టీచర్ స్కూల్స్‌గా తయారైనట్లు తెలిపారు. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగిస్తూ వారిని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో (మిగతా 2లో)

గుడివాడలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

# అంతరించిపోతున్న కళలను పరిరక్షించేలా వేడుకలు

## 'విజయవాడ ఉత్సవ్' సన్నాహక సమావేశంలో మంత్రులు

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్**

అంతరించిపోతున్న కళలను ప్రోత్సహించేలా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, పార్థసారధి తెలిపారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ఫార్చ్యూన్ మురళి హోటల్లో మంగళవారం విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ విజయవాడ ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటేలా వేడుకలు నిర్వహిస్తామన్నారు. విజయవాడ ఉత్సవాల్లో అందర్నీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. విజయవాడ (మిగతా 2లో)

**మొదటిపేజీ తరువాయి**

## యూరియా కోటాలో కోత

2301 హెక్టార్లలో ఇతర పంటలు సాగయ్యాయి. మొత్తం 1,53,018 హెక్టార్ల పంటలు సాగయ్యాయి. కోడూరు, నాగాయలంక, కృత్తివెన్ను, మచిలీపట్నం మండలాల్లో కాలువ శివారు ప్రాంతాల్లో మరో రెండు వేల హెక్టార్లలో ఈ సీజన్‌లో పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా. గత ఏడాదికన్నా పంటల విస్తీర్ణం మూడు వేల హెక్టార్ల అదనం. అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్న వరికి నారుమడి, నాటు వేసిన ఏడు రోజుల లోపు, 30 రోజుల లోపు, చిరు పొట్ట మూడు దశల్లో హెక్టారుకు 187.5 కిలోలు యూరియా అవసరం ఉంటుంది. అత్యధిక మండలాల్లో యూరియాను జూన్, జులై, అగస్టు నెలాఖరులోపుగానే వినియోగిస్తారు. మే నెలలో కురిసిన వర్షాలను ఆధారంగా చేసుకుని వేల ఎకరాల్లో వెద పద్ధతిలో వరి సాగు చేశారు. కాలువల శివారు భూములకు నీరు అందక పోవడంతో జూన్ నెలలో బెట్ట వాతావరణ పరిస్థితులకు వెద పద్ధతిలో సాగయిన వరి దెబ్బతింది. వీరంతా తిరిగి నాట్లు వేసుకోవాల్సి వచ్చింది. జులై నెలాఖరున కురిసిన భారీ వర్షాలకు వేల ఎకరాల్లో వరి పంట ముంపుకు గురైంది. ఈ పరిస్థితుల్లో పంటల సాగుకు యూరియా అధికంగా వినియోగించాల్సిన పరిస్థితి. ఈ కాలంలో గత ఏడాదితో పోల్చుకుంటే ఈ మూడు నెలల్లో 2,933 మెట్రిక్ టన్నులు కోత పెట్టింది. దీంతో కీలక దశలో యూరియా అందక రైతులు ఇబ్బందులు పడ్డారు. పిఎసిఎస్‌ల వద్ద క్యూలు కట్టారు. వినియోగానికి అవసరమైన యూరియా అందక ఆందోళనలకు దిగారు. ప్రస్తుతం వరి పైరు పొట్ట దశలో ఉండటంతో సెప్టెంబర్ నెలలో యూరియా వినియోగం తగ్గిపోయింది.

## వసూళ్లు ఘనం... సేవలు శూన్యం

రూ.47 కోట్లుగా ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో రూ.46.53 కోట్లు వసూళ్లు జరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరం సెస్ వసూలు లక్ష్యాన్ని రూ.7.47 కోట్లు పెంచి రూ.54 కోట్లుగా నిర్ణయించింది.

**అభివృద్ధి, సేవలు శూన్యం**

కృష్ణాజిల్లాలో 12 వ్యవసాయ మార్కెట్ కమిటీలున్నాయి. మార్కెట్ కమిటీలకు వచ్చే ఆదాయంలో కొంత శాతం స్థానిక సంస్థలకు నిధులు సమకూర్చేవి. వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాల్లో సెస్‌ను లెక్క కట్టి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసేవి. మార్కెట్ కమిటీల పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లోని పొలాల నుంచి వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు డొంక రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేవి. వ్యవసాయ అనుబంధ రంగాల రైతులకు ఈ కమిటీలు చేదోడువాదోడుగా నిలిచేవి. ఉచిత పశు వైద్య శిబిరాలు, వ్యవసాయ ఉత్పత్తులు అధిక దిగుబడులు సాధించుకునేందుకు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేవారు. సెస్ ద్వారా వచ్చే ఆదాయం 2016-17 ఆర్థిక సంవత్సరం నుంచి నేరుగా రాష్ట్ర మార్కెటింగ్ శాఖకు జమ అవుతోంది. ఈ నిధులను తిరిగి మార్కెటింగ్ కమిటీలకు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో ఆ శాఖ ద్వారా జరగాల్సిన డొంక రోడ్ల అభివృద్ధి, రైతులకు అందాల్సిన సేవలు నిలిచిపోయాయి. నిలిచిపోయిన డొంక రోడ్ల అభివృద్ధి, సేవా కార్యక్రమాల పునరుద్ధరణకు మార్కెట్ కమిటీలకు సెస్ నిధులు విడుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

**CHANGE OF NAME**

I, **MANISHA PRAVIN KUMAR, W/o. RAHUL GOWANI** (old name), residing at D.No.11-25-59/1, Samarangam Chowk, One Town, Vijayawada, NTR District, Andhra Pradesh-520001. My Name has been changed to **MANISHA, W/o. RAHUL GOWANI** (New name). Here after my name is known as **MANISHA, W/o. RAHUL GOWANI.**

**పేరు మార్పు / సవరణ**

నేను పణిదపు శ్రీధర్ S/o పి. లక్ష్మీకాంతారావు, నివాసం : డోర్ నెం. 41-1/10-8, నెహ్రూనగర్, కృష్ణలంక, విజయవాడ. ప్రస్తుతం నా కుమారుడి ఆధార్‌కార్డులో పణిదపు శ్రీ ఆదిత్య అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు నా కుమారుడి పేరు మార్పు / సవరణ చేయగా **పణిదపు విక్రమాదిత్య S/o పణిదపు శ్రీధర్ (PANIDAPU VIKRAMADITHYA S/O PANIDAPU SRIDHAR)** గా మార్పు చేయటం జరుగుతుంది. పుట్టిన తేదీ ప్రకారం మార్పు చేయుట జరుగుతుంది. ఆధార్‌లో మార్పు కొరకు.

**ప్రకటన**

**మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**
**O.S.No. 212/2021**

Between:
Vempada Kamala Devi ...వాది(Plaintiff)
and
Vennapoosa Venkata Subba Reddy ...ప్రతివాది (Defendant)

To, ప్రతివాది
Vennapoosa Venkata Subba Reddy, S/o. Vennapoosa Rami Reddy, aged about 45 years, R/o. Plot No. B-801, Sy.No. 143, Trendset Vinz Apartment, Nanak Ram Guda, Serilingam palli Mandal, Golkonda, Hyderabad-500008.

పై నెంబర్ పిటిషన్‌లో ప్రతివాది హాజరు నిమిత్తం ది. 09-10-2025 తేది నాటికి వాయిదా వేసినారు. పై పేర్కొన్న సదరు ప్రతివాది వాయిదా తేది. 09-10-2025న ఉదయం గం॥ 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది: 09.10.2025

ఇట్లు
**Chinnapureddy Ravi, Vaddi Balaji**
వాది తరపు న్యాయవాదులు, విజయవాడ.
సెల్: 9392335555

## అంతరించిపోతున్న కళలను పరిరక్షించేలా వేడుకలు

ఉత్సవ్‌ను అడ్డుకోవటం ఎవరి వల్ల సాధ్యం కాదన్నారు. పర్యాటకంగా విజయవాడ నగరం అభివద్ధి చేసేందుకు చేస్తున్న కృషిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వినోదాన్ని అందించేలా గొల్లపూడిలో విజయవాడ ఎక్స్ పో, తుమ్మలపల్లి కళాక్షేత్రం, పున్నమి ఘాట్, సంగీత కళాశాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గొల్లపూడిలోని మైదానంలో 45 రోజుల పాటు ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత వెంకట కృష్ణ ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, కామినేని శ్రీనివాస్, బోడే ప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎమెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను, బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన రాష్ట్ర నాయకులు అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

**TITTLE DEED PASS పుస్తకం పోయినది**

విజయవాడ వాస్తవ్యురాలైన పావులూరి రాజ్యలక్ష్మి అనే నేను ఎర్రబాలెం గ్రామం మంగళగిరి మండలం గుంటూరు జిల్లా నందు ఉన్నటువంటి 0.51 ఎకరం అనగా సర్వే నెం: 673 కి సంబంధించిన టైటిల్ డీడ్ పాస్ పుస్తకం ది. 2.9.2025 న మా ఇంటి నుండి మా అమ్మాయి బండి మీద జిరాక్స్ సెంటర్ కి వెళ్ళు మార్గ మధ్యలో నా **టైటిల్ డీడ్ పాస్ పుస్తకం ఉన్న కవర్ పోయినది.** అది నేను జిరాక్స్ సెంటర్ కి వెళ్ళాక నేను తెలుసుకున్నాను. కావున ఎవరికైన దొరికినచో తీసుకోని ఇవ్వగలరు.

ఇట్లు
**P.రాజ్యలక్ష్మి,**
W/o. P. రామచంద్ర దీక్షితులు
D.NO.40-14-5/6, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ రోడ్,
చంద్రమౌళిపురం, బెంజ్ సర్కిల్,
విజయవాడ 520010 Ph: 9441611231

**మహారాజశ్రీ విజయవాడ 2 వ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు వారియందు**
**O.S. No. 201/2025**

Between:
మల్లెమూడి పెద వెంకయ్య @ వెంకటేష్... plaintiff
మరియు .
పాలడుగు నాగరాణి .... Defendant

పై నెంబరు O.S. నందు ప్రతివాది అయిన పాలడుగు నాగరాణి, W/o. రామిశెట్టి రామకృష్ణ, జి.యఫ్. 1, సాయి రెసిడెన్సీ, 4వ లైన్, 5వ క్రాస్, మాణిక్య నగర్, కానూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. మీయొక్క హాజరు నిమిత్తం పై శ్రీ కోర్టువారు ది:22.09.2025నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు ది:22.09.2025న ఉదయం 10.30 గం.లకు మీరు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపగలరు. లేని యెడల దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

**సూరగాని విజయ కుమార్**
**న్యాయవాది**
**ఫ్లాట్ నెం.502, గ్రీన్ మిడోస్,**
**లయోలా గార్డెన్స్, విజయవాడ - 8.**
**సెల్ నెం.9948084941**

## ఒక్క సమస్యా పరిష్కారం కాలేదు

ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఇచ్చిన సమస్యలు ఇప్పటివరకు ఒక్కటి కూడా పరిష్కరించలేదని, కనీసం ఉపాధ్యాయ, ఉద్యోగ నేతలతో మాట్లాడేందుకు సిఎం చంద్రబాబుకు తీరిక లేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 12వ పిఆర్‌సి కమిషనర్ రాజీనామా చేసి 15 నెలల గడిచినా మరొకరిని నియమించలేదన్నారు. ఈ కాలంలో ఏ ఒక్కరికి డిఎ కూడా ఇవ్వలేదన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి ఈ నెల 25వ తేదీన విజయవాడలో వేలాది మందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి విద్యారంగ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గన్నవరం పట్టణంలోని పలు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కంకిపాడు మండలం పునాదిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకున్న జాతాకు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. గుడ్లవల్లేరు సెంటర్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఉయ్యూరు ప్రధాన సెంటర్‌లో ప్రజా సంఘాల నాయకలు జాతాకు స్వాగతం పలికారు. గుడివాడలోని ఆంధ్ర నలంద హైస్కూల్, ఏజికే హై స్కూల్‌కు చేరుకున్న జాతాకు పలువురు సంఘీభావం తెలిపారు. మచిలీపట్నం బస్టాండ్ సెంటర్‌లో నేతలు మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కెఎ ఉమామహేశ్వరరావు, ఎస్‌పి మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కనకారావు, అధ్యక్షులు సౌకత్ హుస్సేన్, గౌరవాధ్యక్షులు లెనిన్‌బాబు, నీలం ప్రభాకరరావు, కోశాధికారి మరీదు వరప్రసాద్, నాయకులు రాజబాబు, రవిబాబు, జగతి, బాల సుబ్బమ్మ, ఎన్.బుచ్చయ్యబాబు, ఎం.శ్రీనివాసరావు, రంగారావు, నరేష్, శ్రీహరి, డివిఎం రామకృష్ణ, కె.వెంకట్రావు, ఎం.ఆరోగ్యం, పీవీ రమణ, ఎం.విజయశ్రీ, బి.రాజేష్, పడాల లక్ష్మణరావు, కె.శివనాగేంద్రం, నున్న ఆంజనేయులు, కేఎల్ శ్రీనాథ్, ఆర్‌సిపి రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, రజిని, బూర సుబ్రమణ్యం, జయరావు, చంద్ర పాల్, పోలి నాయుడు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ విజయవాడ 2 వ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు వారియందు**
**I.A. No. 209/2025 IN O.S. No. 201/2025**

Between:
మల్లెమూడి పెద వెంకయ్య @ వెంకటేష్
.... Petitioner/plaintiff
మరియు
పాలడుగు నాగరాణి ... Respondent/defendant

పై నెంబరు I.A. నందు ప్రతివాది అయిన పాలడుగు నాగరాణి, W/o. రామిశెట్టి రామకృష్ణ, జి.యఫ్. 1, సాయి రెసిడెన్సీ, 4వ లైన్, 5వ క్రాస్, మాణిక్య నగర్, కానూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. మీయొక్క హాజరు నిమిత్తం పై శ్రీ కోర్టువారు ది:22.09.2025నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు ది: 22.09.2025 న ఉదయం 10.30 గం.లకు మీరు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపగలరు. లేని యెడల పిటిషన్ మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

**సూరగాని విజయ కుమార్**
**న్యాయవాది**
**ఫ్లాట్ నెం.502, గ్రీన్ మిడోస్,**
**లయోలా గార్డెన్స్, విజయవాడ - 8.**
**సెల్ నెం.9948084941**

**మహారాజశ్రీ విజయవాడ 2 వ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు వారియందు**
**I.A. No. 215/2025 IN O.S. No. 201/2025**

Between:
మల్లెమూడి పెద వెంకయ్య @ వెంకటేష్
... Petitioner/plaintiff
మరియు
పాలడుగు నాగరాణి... Respondent/defendant

పై నెంబరు I.A. నందు ప్రతివాది అయిన పాలడుగు నాగరాణి, W/o. రామిశెట్టి రామకృష్ణ, జి.యఫ్. 1, సాయి రెసిడెన్సీ, 4వ లైన్, 5వ క్రాస్, మాణిక్య నగర్, కానూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. మీయొక్క హాజరు నిమిత్తం పై శ్రీ కోర్టువారు ది:22.09.2025నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు ది:22.09.2025న ఉదయం 10.30 గం.లకు మీరు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపగలరు. లేని యెడల పిటిషన్ మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

**సూరగాని విజయ కుమార్**
**న్యాయవాది**
**ఫ్లాట్ నెం.502, గ్రీన్ మిడోస్,**
**లయోలా గార్డెన్స్, విజయవాడ - 8.**
**సెల్ నెం.9948084941**

ప్రకటన

**మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఇ.పి. నెం.132/2024 ఇన్ ఓ.యస్ నెం.254/2023**

బిట్వీన్:
దారా దమయంతి .... డి. హెచ్ఐర్
మరియు
దూపగుంట్ల వీర వెంకట రమేష్‌బాబు,
S/o. నరసింహారావు హిందువు, వయస్సు
58 సం.లు, వ్యాపారం, కంభంపాడు ఏ.కొండూరు
మండలం, యన్.టి.ఆర్ జిల్లా. .... జె.డిఆర్

పై నెంబరు గల ఇ.పి.లో నోటీసు అమలు జరుగు నిమిత్తం ఎన్నిమార్లు బేటా చెల్లించినను జె.డిఆర్‌కు నోటీసు అమలు జరిగియుండలేదు. కావున శ్రీ కోర్టు వారు జె.డిఆర్‌కు నోటీసు పత్రికా ముఖంగా ప్రచురణ జరిపించుట ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు దయచేయించియున్నారు. కావున జె.డిఆర్ ది. 15-10-2025 వ తేదీన ఉదయం 10-30 నిమిషాలకు తాను స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ, హాజరై కోర్టు వారికి తన సంజాయిషీని తెలుపుకొనవలసియున్నది. వాయిదా రోజున జె.డిఆర్ కోర్టుకు రానియెడల శ్రీ కోర్టు వారు జె.డిఆర్‌ను ఎక్స్‌పార్టీ చేసి తన పరోక్షమందు ఇ.పి.ని తీర్మానించెదరని శ్రీ కోర్టు వారి సంజాయిషీ పొంది పత్రికా ముఖంగా ప్రచురణ చేయించడమైనది.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా ది. 15-10-2025

**దారా మాధవరావు, అడ్వకేట్**
తిరువూరు **తిరువూరు, యన్.టి.ఆర్ జిల్లా**
ది.16-9-2025 సెల్. **9985108925**

**దావా సమన్లు**

**మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**
**ఒ.యస్.నెం.1195/2021**

బిట్వీన్:
కొండిశెట్టి వెంకటేశ్వరమ్మ. ....వాది
మరియు
పర్సా చంద్రశేఖర్. ... ప్రతివాది

టు,
పర్సా చంద్రశేఖర్, తండ్రి.లక్ష్మణ రావు, నివాసం.
డోర్ నెం.23-19,భగత్ సింగ్ నగర్ 9వలైను,
యనమల కుదురు, పెనమలూరు మండలం,
విజయవాడ, కృష్ణా జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.24-09-2025నకు వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం. 10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

( శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది.24-09-2025

**యడపల్లి రామశేషయ్య,**
**మల్లెల నర్మద,**
**వాది తరపు అడ్వకేట్స్,**
**4/3అరండల్ పేట, గుంటూరు.**

**IN THE COURT OF THE FIRST ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**
**E.A.NO. 137/2023 IN E.P.NO. 92/2019**
**In O.S.NO. 743/2009**

Between :
Mathamsetty Venkata Krishna Rao... DHR
And
Vutukuri Venkata Kasi Annapurna Rama Kumari and others ...JDRS

పై నెంబరు దావాలో యిందలి వాదిగారు తన యొక్క బాకీ వసూలు నిమిత్తం యిందలి ప్రతివాదులు అయిన JDRs No.1 & 2 లపై పైన తెలిపిన కోర్టు యందు పై నెంబరు దావాను దాఖలు చేసి డిక్రీ ప్రిలిమినరీ పొందియున్నారు. యిట్టిస్థితిలో అట్టి ప్రిలిమినరీ డిక్రీ ప్రకారం ఫైనల్ డిక్రీ కొరకు పై నెంబరు పిటీషన్‌ను (అనగా ఇ.పి.నెం. 92/2019)ను దాఖలు చేసియున్నారు. యిట్టిస్థితిలో పై నెంబరు పిటీషన్ నిమిత్తం పలుమార్లు పై కోర్టు నుండి ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపించిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. యిట్టిస్థితిలో పై నెంబరు పిటీషన్ వాయిదా ది.24-09-2025వ తేదీనకు మీ యొక్క హాజరు కొరకు వాయిదా అయి వున్నది. కావున మీరు ప్రత్యక్షముగా గాని లేక అడ్వకేట్‌గారి ద్వారా కానీ పై తెలిపిన తేదీన పై తెలిపిన కోర్టు యందు ఉదయం 10.30 గంటలకు హాజరు కాగలరు. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును.

పై కోర్టువారి అనుమతితో

ఇట్లు,
**కె. రామచంద్ర అడ్వకేట్,**
విజయవాడ **విజయవాడ.**
ది.15-09-2025 **సెల్ నెం. 7013830370**

## గ్రామపంచాయితీ కార్యాలయం. గన్నవరం

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.పి.నెం. 101/2025.** **తేది. 16-09-2005.**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామపంచాయితీలో కుక్కలు పట్టుటకు సీల్డు టెండర్లను ది. 20-09-2025వ తేది శనివారం ఉదయం గం.10-30 ని॥ల నుండి మధ్యాహ్నం గం.2-00ల వరకు గన్నవరం గ్రామపంచాయితీ కార్యాలయము నందు పంచాయితీ కార్యదర్శిగారిచే గానీ, లేదా వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం గం.2-00లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షరతులను మరియు మిగిలిన వివరములను ఈ కార్యాలయ పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరము | టెండరు ధరావత్తు |
|---|---|---|
| 1. | గన్నవరం గ్రామపంచాయితీ పరిధిలో కుక్కలకు ఎటువంటి హానీ కలగకుండా కుక్కలను పట్టుకొని అటవీ ప్రాంతములో వదిలివేయుటకు | రూ.5000/- |

**నోట్ :-** 1. సదరు టెండర్లు గ్రామపంచాయితివారి ఆమోదమునకు లోబడి పరిష్కరించబడును.
2. గ్రామపంచాయితీ నిధుల సౌలభ్యాన్ని బట్టి చెల్లింపులు జరుపబడును.

**సం// ఎస్.చెన్నకేశవరావు, పంచాయితీ కార్యదర్శి,**
**గ్రామపంచాయితీ, గన్నవరం,**

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం

- మాజీ ఎంఎల్సీ కెఎస్ లక్ష్మణరావు

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

**ప్రజాశక్తి-గన్నవరం** : ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుంటే.. రానున్న రోజుల్లో వాళ్ళ సత్తా ఏంటో చూస్తారని మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం చేసినందుకే జగన్ మూల్యం చెల్లించాడని గుర్తు చేశారు. మంగళవారం గన్నవరంలో యుటిఎఫ్ రణభేరి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ మాటలు చూస్తుంటే కోటలు దాటుతున్నాయని, చేతలు గుమ్మం దాటడం లేదన్నారు. నాణ్యమైన విద్యనందిస్తామని చెబుతూనే ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రైవేటుకు తరలిపోయేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారని చెప్పారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ అంటూ బోధనకు ఆటంకం కలిగించారని తెలిపారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు పిలుపు ఇచ్చి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేశారని, అదే సమయంలో ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేశారని వివరించారు. ప్రభుత్వం ఇలా చేస్తే తల్లిదండ్రులకు తమ బిడ్డలను ప్రభుత్వ బడిలో చదివించాలని ఆలోచన కలుగుతుందా? అని ప్రశ్నించారు. డిఏ బకాయిలు వేలాది కోట్ల రూపాయలు పేరుకుపోయాయని వాటిని ఎప్పుడు ఇస్తారో తెలియడం లేదన్నారు. సి పి ఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ కా మార్చేందుకు ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. ఇంకా ఎన్నో సమస్యలతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వాళ్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున జరిగే ఉద్యమిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులంతా పోరాటాల్లోకి రావలసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కనకారావు, కోశాధికారి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యం.లక్ష్మీకాంతరెడ్డి

## విమాన ప్రయాణీకులకు మెరుగైన సేవలు

### గన్నవరం ఎయిర్పోర్టు డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి

**ప్రజాశక్తి-గన్నవరం** : భారత విమానాశ్రయాల అథారిటీ 17న భారతదేశంలోని అన్ని ఏఏఐ విమానాశ్రయాలలో "యాత్రి సేవా దివస్" (ప్రయాణికుల సేవా దినోత్సవం) జరుపుకోనున్నట్లు ప్రకటించడంపట్ల చాలా సంతోషంగా ఉందని గన్నవరం ఎయిర్పోర్ట్ డైరెక్టర్ యం.లక్ష్మీకాంతరెడ్డి చెప్పారు. విమానాశ్రయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ గన్నవరం విమానాశ్రయంలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. 17న విమానాశ్రయానికి పాఠశాల పిల్లలను పరిచయం చేయడం, విమానయాన రంగంలో కెరీర్ అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం, స్థానిక జానపద నత్యం, సీనియర్ పౌరులచే చెట్ల పెంపకం మరియు "దేశభక్తి" థీమ్పై పాఠశాల పిల్లలు, బాల ప్రయాణీకులకు డ్రాయింగ్ పోటీలు పెడతామన్నారు. ఏవైనా కొత్త సౌకర్యాల అవసరాలు, ఏవైనా సేవలలో మెరుగుదల అవసరమో గుర్తించడానికి ప్రయాణికుల నుండి అభిప్రాయం తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

## స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లాలో మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జి అధికారి డాక్టర్ ఎ. వెంకట్రావు సూచించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఛాంబర్లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వెంకట్రావ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు రెండు వారాలపాటు నిర్వహించే శిబిరాల్లో 429 కేంద్రాల్లో 14 రకాల పరీక్షలు, వైద్యసేవలు అందిస్తామన్నారు. జిల్లాలోని 357 ఎంఎల్హెచ్పిసి కేంద్రాలు, 49 పిహెచ్సిలు, 14 యుపిహెచ్సిలు, 7 సిహెచ్సిలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 54 వైద్య శిబిరాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులపై నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అదనంగా థైరాయిడ్, బిపి, షుగర్ వంటి సమస్యలపై పరీక్షలు, యాన్ఎన్సీ స్క్రీనింగ్, కౌన్సెలింగ్, మానసిక ఆరోగ్య పరీక్షలు, పాప్స్మియర్ టెస్ట్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ మాలిని, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శ్రీనిధి, డాక్టర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## టిడిపి నేతల ఆరోపణలపై ఏ విచారణకైనా సిద్ధం : పేర్ని నాని

మాట్లాడుతున్న మాజీ మంత్రి పేర్ని నాని

**ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్** : తప్పు చేసినట్లు తేలితే జైల్లో పెట్టండి అంటూ అధికార పార్టీ నేతలకు కృష్ణా జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) సూచించారు. మచిలీపట్నంలో మంగళవారం మీడియాతో మాటాడుతూ దేవుడి భూముల ఆక్రమణ ఆరోపణలు అవాస్తవం అన్నారు. తనను అవినీతిపరుడిగా చిత్రీకరించడానికి తెలుగుదేశం నాయకులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారన్నారు. టిడిపి నేతలు చేస్తున్న ఆరోపణలపై ఏ విచారణకైనా సిద్ధం అంటూ సవాలు చేశారు. గొల్లపూడి దేవుడి భూముల్లో అధికార పార్టీ నేతల అవినీతి బాగోతాన్ని బయటపెట్టానన్న దుగ్ధతో... తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన తేల్చి చెప్పారు. తనపై వచ్చిన ఆరోపణల మీద సిట్టింగ్ జడ్జ్ లేదా సీబీఐ విచారణకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. రాష్ట్రంలో డీజిల్ మాఫియా సహా పలు అక్రమాలకు మంత్రి కొల్లు రవీంద్ర కేంద్ర బిందువని, ఆయన చేస్తున్న అక్రమాలను ఆధారాలతో సహా మీడియాకు వివరించారు.

**కొల్లు రవీంద్ర కనుసన్నల్లో డీజిల్ మాఫియా**

రాష్ట్రం మొత్తం మీద డీజిల్ ఆయిల్ మాఫియాను నడిపిస్తున్నది కొల్లు రవీంద్రే అన్నారు. గిలకలదిండి వేదికగా డీజిల్ మాఫియా నడిపిస్తున్నారన్నారు. 2024 జూలైలో ఈ ఆయిల్ మాఫియా మొదలుపెట్టారన్నారు. ఒక్కొక్కటి 40వేల లీటర్ల కెపాసిటీతో ఈ మాఫియా నర్సాపురం ఫిషింగ్ హార్బర్ లో నెలకు 3 నుంచి 4 ట్యాంకర్లు, మచిలీపట్నంలో నెలకు 10 నుంచి 12 ట్యాంకర్లు, చీరాలలో 3 ట్యాంకర్లు, నిజాంపట్నం 15 నుంచి 20, జువ్వలదిన్నెలో 6 నుంచి 7 ట్యాంకర్లు కొల్లు రవీంద్ర నాయకత్వంలో నడిపిస్తున్నాడన్నారు. డీజిపి, విజిలెన్స్ , జీఎస్టీ ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఒక్కో ట్యాంకర్కు రూ. 5 లక్షలు సంపాదిస్తున్నారన్నారు. ప్రతీ చోటా కొల్లురవీంద్రకు ఒక బినామీ ఉన్నారన్నారు. మీ సహచర మంత్రే దోపిడీ చేస్తుంటే... రెవెన్యూ మంత్రి మీరు ఎందుకు పట్టించుకోవడం లేదని? అని పేర్ని నాని అనగాని సత్య ప్రసాద్ను నిలదీశారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## అతిసారపై అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని వినతి

**ప్రజాశక్తి-విజయవాడ** : డయేరియా పై చర్చించి, సదరు బాధితులను ఆదుకునేందుకు తక్షణమే నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలని సిపిఎం ఫ్లోర్లీడర్ బోయి సత్యబాబు కోరారు. ఈ మేరకు కౌన్సిల్ సమావేశాన్ని తక్షణమే నిర్వహించాలని కోరుతూ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మికి సత్యబాబు వినితిపత్రం అందజేశారు. అనంతరం సత్యబాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ... న్యూఆర్ఆర్పేట అతిసార వ్యాధి బారిన పడి ఇప్పటికీ ముగ్గురుమృతి చెందగా, ఐదారు వందల మంది దాని బారిన పడి వివిధ ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్స్లో వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. అతి సార వలన 57వ డివిజన్ ప్రజలతో పాటు ,నగరంలోని ఇతర డివిజన్ల ప్రజలు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నగర కౌన్సిల్ సమావేశం అత్యవసరంగా ఏర్పాటు చేసి ప్రస్తుత విపత్కర పరిస్థితిని చర్చించి నగర ప్రజలకు భరోసా కల్పించాల్సిన అవసరం నగర కౌన్సిల్కు ఉందన్నారు.

## ఓజోన్ పొర సంరక్షణపై ర్యాలీ

**ప్రజాశక్తి-ఉయ్యూరు** : ఓజోన్ పొరను సంరక్షించుకోవలసిన ఆవశ్యకత అందరిపైనా ఉందని ఏజీ అంర్ఎస్ఎస్ కళా శాల ప్రిన్సిపాల్ ఎం. శివనాథ్ అన్నారు. డిగ్రీ, జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఓజోన్ డే నిర్వహిం చారు. ఈసందర్భంగా ఓజోన్ పొర ప్రాముఖ్యత, దాని వలన భూమిపై జీవరాశులకు కలిగే ప్రయోజనాలు, పొర దెబ్బతినకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేస్తూ కళాశాల నుండి ప్రధాన సెంటర్ వరకు నినాదాలతో ప్రదర్శన చేసి మానవహారం ఏర్పాటు చేశారు. ఓజోన్ కాపాడుకోవలసిన విధానాలను విద్యార్థులు నృత్యరూపకంలో ప్రదర్శించారు. కళాశాల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్ కుమార్, రసాయనశాస్త్ర శాఖ అధిపతి కిషోర్, ఎన్ఎస్ఎస్ కన్వీనర్ కె. శేఖర్ బాబు, ఎం.ఎల్.ఎస్. కుమారి, ఎండి నూర్, అధ్యాపకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్** : కృష్ణా యూనివర్శిటీ విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడానికి వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విశ్వవిద్యాలయ పరిధిలో ఎన్సిసి కేడెట్లు జాగృతి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో కేడెట్లు ఓజోన్ పరిరక్షణ, వాయు కాలుష్యం నివారణ, ప్రకతి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు బోర్డింగ్ ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ డి. రామశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన వాతావరణాన్ని కాపాడేది ఓజోన్ పొర, దానిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచిం చారు. ఎన్సిసి యూనిట్ అధికారులు, విద్యార్థులు పాల్గొని, పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడినట్లు ప్రతిజ్ఞ చేశారు.

## కొండలమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూ.18,94,187

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండలంలోని వేమవరంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని భక్తులు సమర్పించిన హుండీల లెక్కింపును మంగళవారం నిర్వహించారు. అరుణ కార్యనిర్వ హణాధికారి, గ్రేడ్-1, భోగిరెడ్డిపల్లి గ్రూప్ వారు సూపర్వైజర్, మచిలీపట్నం వారి పరివేక్షణ లో శ్రీ అమ్మ వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, గుడ్లవల్లేరు పోలీసు సిబ్బంది, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ సిబ్బంది సమక్షములో తెరిచి లెక్కించగా మొత్తం 40 రోజులకు గాను నోట్లు ద్వారా రూ.17,14,882, చిల్లర ద్వారా రూ.1,79,305లు వెరసి మొత్తము రూ.18,94,187 వచ్చిందన్నారు.అలాగే అమ్మవారికి బంగారం అక్షరాల 300 మిలి. గ్రాములు, వెండి 27 గ్రాముల వచ్చిందన్నారు.

## కోడెల శివప్రసాద్కు నివాళి

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : రాష్ట్ర మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకులు కోడెల శివప్రసాదరావు వర్ధంతిని అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. మంగళవారం శివప్రసాదరావు చిత్రపటానికి ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పూలదండలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు పర్చూరీ దుర్గాప్రసాద్, దోప్పలపూడి జగదీష్, మేడికొండ విజయ్, షేక్ బాబావాలి, మండలి రామ్మోహన్రావు పాల్గొన్నారు

## చట్టాల పట్ల కనీస అవగాహన పెంచుకోవాలి : జడ్జి

**ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్** : చట్టాల పట్ల ప్రతిఒక్కరూ కనీస అవగాహన పెంచుకోవాలని కష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకష్ణయ్య పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ యోగ సభ, కష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నం నగరం గాంధీనగర్లోని ఉదయపు నడక మిత్రమండలి ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రామకష్ణయ్య మాట్లాడుతూ ప్రతి పౌరుడు చట్టాల పట్ల కనీస అవగాహన పెంచుకోవాలని అన్నారు. నేడు మారుతున్న కాల పరిస్థితులు కి అనుగుణంగా తల్లిదండ్రుల సంరక్షణ కోసం వయోవద్ధుల సంరక్షణ మనోవర్తి చట్టం అమల్లోకి వచ్చిందని, అతి తక్కువ కాలంలో తల్లితండ్రులను నిర్లక్ష్యం చేసిన పిల్లలపై చట్టప్రకారం బాధితులు తగిన పరిహారం పొందవచ్చని అన్నారు. ఈ పిటీషన్ ఆర్డిఓ కార్యాలయంలో ఏ విధమైన కోర్టు ఫీజు లేకుండా దాఖలు చేయవచ్చని తెలియపరిచారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, యోగ సభ గురువులు గురునాథ బాబు, చింతయ్య, ఆర్.డి ప్రసాద్, కోక మహేష్, న్యాయవాది మద్దాల సువర్ణరాజు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలతో జీవితం నాశనం : సిఐ

**ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్** : విద్యార్థి దశలో యువతీ యువకులు చదువుపై దష్టి పెట్టాలే గాని, చెడు అలవాట్లు వైపు ఆకర్షితుల కారాదని మచిలీపట్నం టౌన్ సిఐ కె ఏసుబాబు పేర్కొన్నారు. మంగళవారం మచిలీపట్నం ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈగల్ టీం, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల ప్రభావంపై అవగాహన సదస్సు జరిగింది. విద్యార్థులు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలిసినా, ఎక్కడైనా సేవించడం చూసిన ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి రమేష్ బాబు, అక్షర ఫౌండేషన్ నిర్వాహకురాలు ఎన్వై కే శ్వేత, విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గుణదల విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన

ప్రజాశక్తి-విజయవాడ

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపి రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గుణదల విద్యుత్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ డివిజన్ ప్రెసిడెంట్, సెక్రటరీ నరసింహారావు, రామకృష్ణ మాట్లాడుతూ...విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమరావతిపై ప్రేలాపనలు

## ఆపాలి : బుద్దా వెంకన్న

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

వైసీపీ నేతలు పచ్చి మోసగాళ్ళు కాబట్టే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దసరా ఉత్సవాలపై వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రలను ఆయన బహిర్గతం చేశారు. అలాగే రాజధాని అమరావతి విషయంలో ప్రేలాపనలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో నగరంలోని ఫార్ర్యాన్ మురళి హెూటల్‌లో విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో బుద్దా వెంకన్న మాట్లాడుతూ రాజధాని అంశంపై వైసిపి నాయకులు రోజుకో మాట మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అమరావతి, గుంటూరు, విజయవాడ కలిపే రాజధానిగా ఉంటుందని తెలిపారు. వైసిపి నాయకులు రాజకీయాలను అడ్డంపెట్టుకుని ప్రజల ఆస్తులను దోచుకున్నారని విమర్శించారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో విజయవాడ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు.

## కమ్యూనిస్టుల ఐక్యతకు తపించిన పివిఆర్

ప్రజాశక్తి-విజయవాడ రూరల్

సిపిఐ(ఎంఎల్- లిబరేషన్) రాష్ట్ర నాయకులు పాలూరి వెంకట రమణారెడ్డి (పివిఆర్) కమ్యూనిస్టుల ఐక్యతకు జీవితాంతం పాటుపడ్డారని పలువురు వామపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. కొంతకాలంగా తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్న పీవీఆర్ ఆదివారం విజయవాడ సమీపంలోని నున్న గ్రామంలో కుమారుని ఇంటివద్ద తుది శ్వాస విడిచారు. అంత్యక్రియలు సోమవారం విజయవాడ విద్యుత్ స్మశానవాటికలో జరిగాయి. నున్నలో ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో వివిధ వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ.. పీవీఆర్ జీవితమంతా ఉత్తమమైన మానవీయ విలువలను.. ఫాసిజం వ్యతిరేక పోరాటాన్ని చివరి శ్వాస వరకు ప్రచారం చేశారని తెలిపారు. ఈ సంతాప సభకు లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి హరినాథ్ అధ్యక్షత వహించారు. సిపిఐ (ఎంఎల్. లిబరేషన్) రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డివి కృష్ణ, ఓపీడీఆర్ జాతీయ అధ్యక్షులు సి భాస్కర్ రావు, న్యూడెమోక్రసీ నాయకులు పి.ప్రసాద్, సిపిఐ (ఎంఎల్) నాయకులు ముప్పాళ్ళ భార్గవశ్రీ, నల్లమడ రైతు సంఘం నేత డాక్టర్ కొల్లా రాజమోహన్, తదితరులు ప్రసంగిస్తూ పివిఆర్ మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ప్రాంగణ ఎంపికలో తొమ్మిది మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-విస్సన్నపేట

ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రిక్ వెహికల్ మ్యానుఫ్యాక్చర్ సంస్థ ఇక్సీకామ్ - హైదరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక వికాస్ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ప్రాంగణ ఎంపికల్లో మొత్తం 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు మూడు నెలలు ఢిల్లీలో ట్రైనింగ్ ఇచ్చి, తర్వాత హైదరాబాదులో ఉద్యోగం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఉద్యోగ నియామక అధికారి డాక్టర్ చల్లా సుధీర్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కే రమేష్, వైస్ ప్రిన్సిపాల్ జి. వీరబాబు పాల్గొన్నారు.

## గర్భధారణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ

"రుమటాయిడ్ ఆర్థరైటిస్, లూపస్, థైరాయిడ్, మల్టిపుల్ స్కిరోసిస్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్న మహిళల్లో గర్భధారణ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సరైన అవగాహన అవసరం" అని ప్రముఖ రుమటాలజిస్ట్ డాక్టర్ యోగిత చెన్నుపాటి పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హెరీమ్లొ డా?సమరం అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని "గర్భధారణ, ఆటో ఇమ్యూన్ పరిస్థితులు- అపోహలు, నిజాలు, సంరక్షణ" అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ఆటో ఇమ్యూన్ పరిస్థితులు ఉన్న మహిళల గర్భధారణ విషయంలో అనేక అపోహలు, భయాలు ఉన్నాయన్నారు. వైద్యుల పర్యవేక్షణలో ఆటో ఇమ్యూన్ సమస్యలు కలిగిన మహిళలు కూడా గర్భం దాల్చవచ్చని తెలిపారు.

## నెట్ ఫ్లిక్స్

## ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :నెట్ ఫ్లిక్స్ నందు ఈ శనివారం ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో ఉంటుందని నిర్వాహకులు ఎం.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.: శయ శరణ్, తేజ సజ్జా, జగపతి బాబు , రితికా సింగ్ లు ది గ్రేట్ ఇండియన్ కపిలత్ షో' నందు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమం అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని అన్నారు. పలు భాషలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం అంత నవ్వులు, మంచి మాటలతో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాలు రానున్న కాలంలో మరిన్ని ఉంటాయని అన్నారు.

## ఎసిఎ వైస్ ప్రెసిడెంట్‌గా

## నరసింహారావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా గుంటూరుకి చెందిన న్యూ క్రికెట్ క్లబ్ మెంబర్ సభ్యుడిగా ఉన్న బండారు నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు, ఏసీఏ కమిటి సభ్యులు, అపెక్స్ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన బండారు నరసింహారావు కి శుభాకాంక్షలు తెలిపారు. ఏసీఏ ఎన్యూవల్ జనరల్ బాడీ మీటింగ్ -2 మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది. ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ గా బండారు నరసింహారావు ఎన్నికైనట్లు దవీకరించారు.

## రాయల్ ఎన్ఫీల్డ్

## మీటియర్ 350 ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

మిడ్-సైజ్ మోటార్ సైకిల్ విభాగంలో అగ్రగామిగా ఉన్న రాయల్ ఎన్ఫీల్డ్, నేడు పూర్తిగా సరి-కొత్త, రిఫ్రెష్ చేసిన మీటియర్ 350 శ్రేణిని విడుదల చేస్తున్నామని సంస్థ ప్రతినిధి ఎం.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ., వైండింగ్ హైవేలు, ప్రశాంతంగా సాగే ప్రయాణాల కోసం ప్రత్యేకంగా తయారైన మీటియర్ 350, దాని స్పష్టమైన క్రూయిజర్ డిజైన్, లక్షణం, సున్నితమైన పనితీరు, రిలాక్షి రైడింగ్ ఎర్గోనామిక్స్తో మిడ్-సైజ్ క్రూయిజర్ విభాగంలో కొలమానాలను నెలకొల్పుతూనే ఉందన్నారు. దేశంలో 2020లో విడుదలైన మీటియర్ 350, శ్రమరహితంగా లాంగ్ రైడ్లు, మెరుగైన నగర ప్రయాణాలకు ఒక శుద్ధి చేయబడిన. అందుబాటులో ఉండే మోటార్సైకెల్గా గుర్తింపు దక్కించుకుందని తెలిపారు. వివరాలకు దగ్గరలోని షోరూం నందు సంప్రదించవచన్ అన్నారు.

## ముగ్గురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - తిరువూరు

గంపలగూడెం మండలం, తోటముల రింగ్ సెంటర్‌లో గల టీడీపీ నాయకుడు ఇనగంటి బలరాంబాబు విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. తిరువూరులోని తన కార్యాలయంలో సీఐ గిరి బాబు మంగళవారం గంపలగూడెం ఎస్సై శ్రీను తో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో మోదుగు శ్రీనివాసరావు, కొంగల వినాయకరా వు, ఇడుపులపాటి రాంబాబులను ఆదుపులోకి తీసుకుని విచారించగా ఉద్దేశపూర్వకంగానే విగ్ర హాన్ని ధ్వంసం చేశారని నిర్ధారణ అవటంతో అరెస్ట్ చేసి తిరువూరు కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. విగ్రహాన్ని ధ్వంసం చేసి అల్లర్లు రేకెత్తించడానికి ప్రయత్నించారని చెప్పారు.

## రైతులకు రుణాలు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి :మండలంలోని గుమ్మడిదూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం లో రైతులకు రైతు నేస్తం కింద రూ.33 లక్షల రుణాలను సంఘం చైర్మన్ పొందూరు నాగేశ్వరరావు రైతులకు పంపిణీ చేశారు. సొసైటీ సీఈవో ముచ్చు రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పొందూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో లాయర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి -నందిగామ : ప్రపంచ లాయర్స్ డే సందర్భంగా నందిగామలో న్యాయవాదులు లాడే వేడుకలు నిర్వహించారు. మంగళవారం నందిగామ జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు చావల సాంబశివరావు మాట్లాడుతూ న్యాయవాది వత్తి ఎంతో గౌరవప్రదమైనదని పేర్కొన్నారు. న్యాయవాదులు ఐక్యంగా ఉండాలని, పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ కేసులు వాదించాలని కోరారు. న్యాయవాదులపై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చిరుమామిళ్ల కిరణ్, రామారావు, చరణ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు

## చెల్లించాలి

**విజయవాడ** : పెండింగ్‌లో జీతాలు వెంటనే చెల్లించాలని విఓఏ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు ఎ.కమల డిమాండ్ చేశారు. విఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం డిఆర్‌డిఏ వెలుగు పీడీకి విఓఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, అర్హులైన వారిని సిసిలుగా ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి, విఓఏ యూనియన్ జిల్లా నాయకులు టి .విజయలక్ష్మి, ఎం.డి ఫాతిమా, ఎస్.కె అయోష డి కుమారి బాయ్, బి రజిని, కె శ్రావణి, కె. శాంతి, టి. మాధవి, కె స్మైలీ, వి దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

## నూతన జడ్జికి సన్మానం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు తీసుకున్న జి.వందనకు కోర్టు ఆవరణలో నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాదులు సన్మానించారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతన మేజిస్ట్రేట్‌ను పలువురు న్యాయవాదులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా బార్ మాజీ అధ్యక్షులు మన్నెం నారాయణరావు, మాజీ ఎపీపీ ఎజిపిలు దర్శి అర్జున, బొందలపాటి రామకృష్ణ, మట్టా ప్రసాద్ మాట్లాడుతూ నూతన జూనియర్ సివిల్ జడ్జిగా వందన నందిగామ బార్‌కు రావటం మంచి శుభ పరిణామం అని తెలిపారు.

## ఎన్‌జిఓ నాయకులు

## శ్రీరామ్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - తిరువూరు :ఎపి ఎన్‌జిఓస్ అసోసియేషన్ నాయకులు, గన్నవరం పిహెచ్‌సిలో యుడిసిగా పనిచేస్తున్న సిహెచ్ శ్రీరామ్ అకాల మృతికి చింతిస్తూ ఎపి ఎన్‌జిఓస్ అసోసియేషన్ తిరువూరు తాలూకా యూనిట్ సభ్యులు సంతాపం తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్జీవో హెూమ్‌లో అసోసియేషన్ నాయకులు శ్రీరామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తిరువూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు మాతంగి ప్రకాష్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం, అసోసియేషన్ బలోపేతానికి శ్రీరామ్ ఎనలేని సేవలందించారని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మిరియాల గోపాలకృష్ణ, సభ్యులు దద్దనాల రాంబాబు, వాసుదేవరావు, అబ్రహం లింకన్, శ్యామలాదేవి, మునిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

# వణుకుతున్న న్యూఆర్ఆర్పేట

- అతిసారకు తోడు విషజ్వరాలు
- దెబ్బతిన్న యుజిపి వ్యవస్థ
- అపరిశుభ్ర వాతావరణం
- దెబ్బతిన్న పైపులైన్లు

**ప్రజాశక్తి-విజయవాడ:** న్యూ ఆర్ఆర్పేట వణికిపోతోంది. అతిసారకు తోడు విష జ్వరాలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మంగళవారం నాటికి కేర్అండ్షేర్ వైద్యశిబిరం ఏర్పాటు చేసి ఎనిమిది రోజులైంది. జిజిహెచ్, కేర్ అండ్షేర్ వైద్యశిబిరంలో రెండు చోట్ల 30కు పైగా అతిసార కేసులు న్నాయి. మూడు రోజుల నుంచి వాంతులు, విరేచనలతో బాధపడుతూ న్యూఆర్ఆర్పేటకు చెందిన ఎల్ లక్ష్మీ, పల్లా రాంబాబు, సామన జీవన్ వైద్యశిబిరంలో చేరారు. తీవ్ర అస్వస్థతకు లోనైన న్యూఆర్ఆర్పేటకు చెందిన పలువురిని జిజిహెచ్కు తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. వైద్య శిబిరానికి జ్వరపీడిత చిన్నారులు క్యూ కడుతున్నారు. గత 20 రోజుల నుంచి న్యూ ఆర్ఆర్పేటలో జ్వరాల కేసులు నమోదు అవుతున్నా వాటిని సంబంధిత అధికారులు పట్టించుకోనందున ప్రస్తుతం విషజ్వరాల కేసులు ఎక్కువుగా నమోదు అవుతున్నాయని వైద్య శిబిరంలోని డాక్టర్లు చెబుతున్నారు. ఈ నెల 10 నుంచి 15వ తేదీ వరకు పలు టీమ్ల ద్వారా నిర్వహించిన ఇంటింటి సర్వేలో 116 జ్వరాల కేసులు నమోదయ్యాయి. న్యూఆర్ ఆర్పేటకు చెందిన టి.సతీష్ కేర్ అండ్షేర్ స్కూల్లోనే 6వ తరగతి చదువుతున్నాడు. రెండు రోజుల నుంచి వాంతులు, దగ్గు, జలుబుతో బాధపడుతూ చికిత్స కోసం వైద్యశిబిరానికి వచ్చి చూపించు కున్నాడు. నాలుగు సంవత్సరాల జోయల్రాజు జ్వరం, దగ్గుతో బాధపడుతున్నాడు. ఇలా పలువురు చిన్నారులు జ్వరాలతో బాధపడుతై వైద్య శిబిరానికి వస్తున్నట్లు చిన్న పిల్లల డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

**అపరిశుభ్రత, దుర్గంధపూరిత వాతావరణం :** డివిజన్లోని 16 అపార్ట్మెంట్స్ (ప్రతి అపార్ట్మెంట్కు 32ప్లాట్స్) మధ్య ఖాళీస్థలాలన్నీ దుర్గంధపూరిత వాతావరణం నెలకొంది. దీని వల్ల అతిసార, విషజ్వరాల కేసులు అంచనాకు మించి గత పది రోజుల నుంచి నమోదవుతున్నాయి. యుజిడి వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. ఇళ్లకు బిగించిన పైప్లైన్లు దెబ్బతి న్నాయి. మ్యాన్హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. ఇళ్లల్లో వేస్ట్ వాటర్, వ్యర్ధాలు మొత్తం ఈ అపార్ట్మెంట్స్ మధ్యలోనే డంప్ అవుతున్నాయి. వర్షపు నీరు, ఇళ్లలోని నీరు మొత్తం పైప్ల ద్వారా ఈ ఆపార్ట్మెంట్స్ మధ్యలోనే నిలిచిపోవడంతో దుర్గంధపూరిత వాతావరణం నెలకొంది. గతేడాది వచ్చిన బుడమేరు వరదలకు ఈ ప్రాంతంలోని డ్రెయినేజి వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. వాటర్ పైప్లైన్లు దెబ్బతిని, లీకేజీలైనా ఇప్పటి వరకు వాటికి మరమ్మతు పనులు చేయించిన పరిస్థితి లేకుండా పోయింది. వాటర్ వర్క్స్ విభాగానికి క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బంది, పర్యవేక్షించాల్సిన ఎఇ స్థాయి అధికారులు కూడా లేకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోతున్నా యని పలువురు చెబుతున్నారు. వీధుల్లో, సైడ్ డ్రెయిన్ల వద్ద, రోడ్ల వెంబడి స్వీపింగ్, క్లీనింగ్ చేయిస్తూ...బ్లీచింగ్ చల్లుతూ చేస్తున్న హడావుడి ఈ రెండు రోజుల ముచ్చటేనని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. డివిజన్లో ఇప్పటికే ఉన్న 35 మంది శానిటేషన్ కార్మికులతో పాటు ఇతర డివిజన్ల నుంచి అదనంగా తీసుకొచ్చిన 50 మంది శానిటేషన్ సిబ్బంది, మరో 20 మంది షిల్టు బ్యాచ్తో వీధుల్లో శానిటేషన్ పని చేయిస్తున్నారు. ఏదేని జరగరాని సంఘటన జరిగినప్పుడే నగరపాలక సంస్థ అధికారులు మేల్కొని నాలుగు రోజులు హడావుడి చేస్తారనే చర్చ స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతోంది. మరొక వైపున బోర్ వాటర్ ఎరుపుగా, మడ్డిగా, తుప్పుపట్టిన వాసన వస్తున్నా ఆ నీటినే వాడక తప్పడం లేదని ప్రజలు అంటున్నారు.

# ప్రభుత్వ వైఫల్యం వల్లే అతిసార విజృంభణ

- తక్షణమే వివింసి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

**ప్రజాశక్తి-విజయవాడ:** ప్రభుత్వ వైఫల్యం వల్లే న్యూఆర్ఆర్పేటలో అతిసార విజృంభించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. న్యూ రాజరాజేశ్వరిపేటలోని కేర్ అండ్ షేర్ పాఠశాలలోని వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ అతిసార మరణాలకు, ప్రజల అనారోగ్యానికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీరు కలుషితం అవుతుందని అనేక రోజుల నుండి స్థానిక ప్రజలు ఫిర్యాదులు చేసినా ప్రభుత్వం, యంత్రాంగం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. వాంతులు, విరేచనాలతో ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నా అతిసార తీవ్రతను సకాలంలో ఎందుకు గుర్తించలేదన్నారు. వారం రోజులు గడిచినా, ఇప్పటికి కారణాలు ఎందుకు నిర్ధారించలేదని అన్నారు. బాధితులకు ఇప్పటివరకు నయా పైసా సహాయం ప్రభుత్వం చేయలేదని మండిపడ్డారు. నలుగురు మృతిచెందినా ఎటువంటి ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు అందించ లేదన్నారు. అతిసారతో పనులకు వెళ్లలేక, ఆదాయం లేక అల్లాడిపోతున్న పేదలకు ఆర్థిక సహాయం అందించకపోవడం బాధాకరమన్నారు. కనీసం నిత్యావసర వస్తువుల సరఫరా కూడా చేయకపోవడం గర్హనీయమన్నారు. టిడిపి పార్లమెంటు, శాసనసభ్యులు మొహం చూపించి పత్తా లేకుండా పోయారని విమర్శించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులకు లేదా అని నిలదీశారు. బుడమేరు వరదల అనంతరం పైప్లైన్లు దెబ్బతిన్నాయని, లీకేజీలు వస్తున్నాయని, నీటి కాలు ష్యంపై ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించు కోలేదన్నారు. నిధులు విడుదల చేయాలని, భవిష్యత్తులో ఈపరిస్థితులు తలెత్తకుండా దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణం మృతుల కుటుంబాలకు పది లక్షల సహాయం, అతిసారకు గురైన కుటుంబాలకు కనీసం పది వేల రూపాయల ఆర్థిక సహకారం, నిత్యావసర వస్తువుల పంపిణీ, చిరు వ్యాపారులకు ఆర్థిక తోడ్పాటు, అందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. మంచినీటి పైప్ లైన్ల మార్పిడి, నీటి కాలుష్యాన్ని నివారించడానికి చర్యలు, పారిశుధ్య, డ్రైనేజీ పరిస్థితులు మెరుగుపరచడానికి నిధుల కేటాయింపు తదితర చర్యలను ప్రభుత్వం, నగరపాలక సంస్థ చేపట్టాలని పేర్కొన్నారు. మంగళవారం జరగాల్సిన నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం వాయిదా పడటానికి గల కారణాలు తెలుపలేదన్నారు. నగరంలో అతిసార విజృంభించినా కౌన్సిల్ చర్చించకుండా వాయిదా వేయటం శోచనీయమన్నారు. కనీసం మేయర్ ఇప్పటివరకు దీనిపై అధికారులతో సమావేశం కూడా నిర్వహించలేదని, సమీక్ష చేయలేదన్నారు. ప్రభుత్వం, నగరపాలక సంస్థ సమన్వయంతో ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. అత్యవసరంగా కౌన్సిల్ సమావేశం నిర్వహించి నగరంలో ప్రజారోగ్యం, మంచినీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీ, వర్షపు ముంపు తదితర అంశాలపై సమగ్ర చర్చ జరిపి, తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు టి.శ్రీనివాస్, ఎంవి రమణ, డి.రమణ, మోహన్, రాము పాల్గొన్నారు.

రోగితో మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

# న్యూఆర్ఆర్పేటలో ప్రత్యేక బృందాల పర్యవేక్షణ

- నిలకడగా అతిసార బాధితుల ఆరోగ్య పరిస్థితి
- ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ :** అతిసార కలవరపాటుకు గురైన విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేటలో పరిస్థితులు చక్కబడ్డాయని, కేర్ అండ్ షేర్ స్కూల్లోని వైద్య శిబిరంలో మంగళవారం ఓ వ్యక్తి కోలుకొని ఇంటికి వెళ్లడంతో ప్రస్తుతం అక్కడ బాధితులు ఎవరూ లేరని, న్యూ జీజీహెచ్లో 31 మంది చికిత్స పొందుతుండగా వారందరి పరిస్థితి నిలకడగా ఉందని ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ తెలిపారు. ఇప్పటివరకు 302 మంది చికిత్స తీసుకొని డిశ్చార్జ్ అయ్యారన్నారు. మంగళవారం ఆర్ఆర్పేటలోని మెడికల్ క్యాంపును, న్యూ జీజీహెచ్ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిస్థితి పూర్తి అదుపులో ఉన్నప్పటికీ డీఎంహెచ్వో, ఇతర జిల్లా అధికారుల నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. డయేరియాతో పాటు సీజనల్ వ్యాధుల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్డు సచివాలయ స్థాయిలో ఇంటింటి అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని తాగడం, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి చిన్న జాగ్రత్తలు వ్యాధుల బారిన పడకుండా చేస్తాయన్నారు. ఈకార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని పాల్గొన్నారు.

జీజీహెచ్లో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

# సమర్థవంతంగా చెత్త సేకరణ

- కలెక్టర్ల సదస్సులో కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** అమరావతి రాష్ట్ర సచివాలయంలోని ఐదవ బ్లాక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం రెండవ రోజు కొనసాగిన కలెక్టర్ల సదస్సులో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ అంశాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉదయం సెషన్లో స్వర్ణ భారత్ మిషన్ చర్చ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్లతో ముఖాముఖి మాట్లాడుతున్న సమయంలో జిల్లా కలెక్టర్, కృష్ణా జిల్లాలో చెత్త సేకరణ సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని వివరిస్తూ, ప్రస్తుతం మచిలీపట్నం నగర కార్పొరేషన్ పరిధిలోని చెత్తను డంపింగ్ యార్డు నుంచి గుంటూరులోని జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీకి తరలించేందుకు మచిలీపట్నం కార్పొరేషన్ కు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి రెండు పెద్ద కంపాక్టర్ వాహనాలను మంజూరు చేశారని, వాటితో పట్టణ ప్రాంతానికి సంబంధిన చెత్త మొత్తాన్ని తరలిస్తున్నామని తెలిపారు. అదే రీతిలో గ్రామ పంచాయతీల్లోని చెత్తను సైతం తరలించేందుకు జిల్లాకు కనీసం మరో రెండు కంపాక్టర్ వాహనాలను సమకూర్చినట్లయితే, ఆ చెత్తను కూడా సమర్ధవంతంగా తరలిస్తామని, అవసరమైతే అందుకు అయ్యే నిర్వహణ ఖర్చులను జిల్లా పంచాయతీ నిధుల నుండి భరిస్తామని తెలిపారు. ముఖ్యంగా జాతీయ రహదారుల వెంబడి ఉన్న గ్రామ పంచాయతీల్లోని చెత్తను తరలించేందుకు ఈ వాహనాలు ఎంతైనా అవసరం అని, వాటిని మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. అందుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తామని తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులకు సూచించారు.

# ఎంవి కృష్ణారావుకు నివాళి

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకల సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని మోదుమూడి గ్రామ కూటమి నాయకులు ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలవర్తి చిన్న, కోత బోయిన కరుణకుమార్ పాల్గొన్నారు.

## కనీస వేతన చట్టం అమలు చేయాలి : సిఐటియు

**ప్రజాశక్తి-జి కొండూరు**

అన్ని రంగాల్లోని కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిఐటియు జి కొండూరు మండల 9వ మహాసభ స్థానిక కమ్యూనిటీ హాల్లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలని, పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు విడుదల చేయాలని, అంగన్వాడీలు, ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని, వాన మిత్ర కింద ఆటో డ్రైవర్లకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం మహేష్, రైతు సంఘం నాయకులు ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

## చందాపురంలో ఫీవర్ సర్వే

**ప్రజాశక్తి -నందిగామ :**నందిగామ మండలం చందాపురం గ్రామంలో మంగళవారం వైద్య సిబ్బంది చేపట్టిన ఫీవర్ సర్వేలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వైద్య సిబ్బందితో మాట్లాడి డయేరియా కేసులు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటిని పూర్తిగా సర్వే చేయాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలతో పాటు డయేరియా వంటి ఇతర ఆరోగ్య సమస్యలపై ముందస్తు చర్యలు తీసుకునేందుకు ఈ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ డయేరియా కేసులను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవాలి తెలిపారు.

## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని టైలర్ల వినతి

**ప్రజాశక్తి - తిరువూరు**

దర్జీ వృత్తి చేసుకుంటూ జీవించే కుటుంబాలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని టైలర్స్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) తిరువూరు కమిటి డిమాండ్ చేసింది. మంగళవారం తిరువూరు తహశీల్దార్ కార్యాలయం ముందు తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని దర్జీలు ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ మోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బి.వెంకటేశ్వర రావు, యూనియన్ నాయకులు కోట శాంతకు మారి, సత్తార్, తులసీరాణి, నాగమణి తదితరు లు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :**జగ్గయ్యపేట నియోజకవర్గంలో సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మంగళవారం పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య కారణాల వల్ల ప్రయివేటు ఆస్పత్రిల్లో చికిత్స పొందిన బాధితులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సిఫార్సు లేఖలతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. బూధవాడ గ్రామానికి చెందిన అన్నెపాక విజయ్‌కుమార్, చిన్నికేసి సాంబయ్య, భూక్య కోటేశ్వరరావు, జగ్గయ్యపేట పట్టణం తోట బజారునకు చెందిన మహమ్మద్ రఫీ, తిరుమలగిరి గ్రామానికి చెందిన కరిశే ప్రవల్లిక, కరిశే నవీన్ కుమార్‌కు సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే రాజగోపాల్ తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్, పసల రమేష్ పాల్గొన్నారు.

## ఉత్పత్తి అభివృద్ధిలో ఆవిష్కరణలపై సదస్సు

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :**నిమ్రా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్ లో కళాశాలకు చెందిన ప్రముఖ పూర్వ విద్యార్థి, సాండ్స్ యాక్టివ్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీలంక సంస్థలో మ్యానేజర్ ప్రొడక్షన్ ఆర్‌అండ్‌డిగా పనిచేస్తున్న మిస్టర్ షేక్ ఖదర్ మొహిద్దీన్ ఉత్పత్తి అభివద్ధిలో ఆవిష్కరణలు, సవాళ్లు అనే అంశంపై ప్రసంగించారు. పరిశ్రమలో తన విశాలమైన అనుభవాన్ని పంచుకుంటూ, మార్కెట్ పరిశోధన, డిజైన్, ప్రోటోటైపింగ్, పరీక్షలు, మరియు విజయవంతమైన కమర్షియలైజేషన్ వరకు గురించి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం. జనార్ధన్ హర్షం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :**ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ యూనియన్‌కి గౌరవ అధ్యక్షునిగా ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రైవర్‌లకు వాహన మిత్ర పథకం కింద రూ.15 వేలను వారి అకౌంట్‌లలో జమ చేసేలా నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## దోమల నివారణకు ఫాగింగ్

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం గ్రామపంచాయతీ శివారు బూరుగగూడెం మాలపల్లి, రెడ్డికుంట గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు ప్రారంభించినట్లు పంచాయతీ కార్యదర్శి రామారావు తెలిపారు. ఈ గ్రామాల్లో ఫాగింగ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రమాడు, పెద్దవరంలో పొలం పిలుస్తోంది

**ప్రజాశక్తి - తిరువూరు :** వ్యవసాయ శాఖ తిరువూరు మండలం అధికారి పి.పద్మ మంగళవారం ఎర్రమాడు, పెద్దవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎర్రమాడు గ్రామంలో పత్తి పంటను పరిశీలించి రసం పీల్చు పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. పెద్దవరం గ్రామంలో రైతులకు నానో యూరియా ఉపయోగాలు తెలియచేసి, వరిలో నానో యూరియాను డ్రోన్‌తో పిచికారీ చేసే విధానాన్ని డెమో ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దె అప్పారావు, ఆర్‌ఎస్‌కె సిబ్బంది పి.విజయ్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయాలని నిరసన

**ప్రజాశక్తి-మైలవరం**

రహదారికి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని చంద్రగూడెం మసీదు సెంటర్ వద్ద మోకాళ్ళ లోతు నీళ్లలో నుంచొని సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావులు మాట్లాడుతూ చంద్రగూడెం మసీదు సెంటర్ వద్ద ఏ చిన్నపాటి వర్షం పడినా రహదారిపై వర్షపు నీలుస్తుందని తెలిపారు. నిత్యం ఈ రహదారిపై వాహనాలు, స్థానికులు రాకపోకలు సాగిస్తూ ఉంటారని, మోకాళ్ళ లోతు నీళ్ళు ఉండడంతో ఆ మార్గంలో వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రహదారికి ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో రోజుల తరబడి వర్షపు నీరు నిల్వ ఉండటంతో మురుగుగా ఏర్పడి దుర్వాసన వస్తుందని, దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలతున్నాయని తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై నీరు నిల్వ ఉండకుండా అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సూరిబాబు, సదాశివరావు, బోల గాని రాజా, మంద నాగేశ్వరరావు, సంగు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల్లో కళాకారులు మమేకం కావాలి : పిఎన్ఎం

**ప్రజాశక్తి- విస్సన్నపేట :** కార్మిక కర్షక, బడుగు బలహీన వర్గాల పోరాటాల్లో ప్రజా కళాకారులు మమేకం కావాలని ప్రజానాట్యమండలి (పి.ఎన్.ఎం.) ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.వి.రంగారెడ్డి ఆకాంక్షించారు. పి.ఎన్.ఎం. వ్యవస్థాపకులు గరికపాటి రాజారావు 63వ వర్ధంతి మంగళవారం మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామంలో పి.ఎన్.ఎం. నాయకుడు దార్ల ఏసుపాదం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ మతోన్మాద వ్యతిరేక.. ప్రజాస్వామ్య పరిరక్షణ ఆందోళనల్లో సైతం కళాకారులు పాల్గొనడం అవసరమని తెలిపారు. రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురంలో పి.ఎన్.ఎం. మండల అధ్యక్షుడు ఆరంపుల వెంకటేశ్వరరావు అధ్యక్షతన రాజారావు వర్ధంతి సభలో పి.ఎన్.ఎం. నాయకులు సాంబార్ వెంకటేశ్వర్లు, ముత్తయ్య, కొప్పుల వసంతరావు, కె.మోహనరావు, బి.రజనీకాంత్, కొప్పుల ప్రకాష్, బొల్లిపోగు ఆనంద్, కె.పున్నమయ్య, వెంపాటి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. తొలుత రాజారావు చిత్రపటం వద్ద కళాకారులు పూలు ఉంచి నివాళులర్పించారు.

## డిఎవి విద్యార్థులు జాతీయస్థాయికి క్రీడలకు ఎంపిక

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట**

విజయనగరం జిల్లా రాజాం డిఎవి పాఠశాలలో సెప్టెంబర్ 5, 6 తేదీలలో జరిగిన డిఎవి రాష్ట్రస్థాయి పోటీలలో పట్టణ సమీపంలోని డిఎస్‌పి డిఎవి విఎస్‌పి స్కూలు నుండి 30 మంది విద్యార్థులు కబాడీ, బ్యాట్మింటన్, క్రికెట్, అథ్లెటిక్స్, పోటీల్లో గెలుపొంది జాతీయస్థాయికి ఎంపికయ్యారని, న్యూఢిల్లీలో నవంబర్ 22, 23, 24 తేదీలలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల హెచ్‌ఎం కె.రమాదేవి, పిఈటి శ్రీధర్ తెలిపారు. విఎస్‌పి డిజిఎంపి కిరణ్ కుమార్, హెచ్‌ఆర్ చంద్రశేఖర్ గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపి, బహుమతులు అందజేసి పూలమాలలతో సత్కరించారు.

## ఎప్పుడైనా స్థానిక ఎన్నికలు రావొచ్చు : ఉదయభాను

**ప్రజాశక్తి -తిరువూరు :**జనవరి తరువాత ఎప్పుడైనా స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రావొచ్చుని, ఇప్పటి నుండే గ్రామస్థాయి నుండి ప్రణాళికలు రూపొందించుకోవాలని జనసేన కార్యకర్తలకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. తిరువూరు కనకం రెసిడెన్సీలో జనసేన పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం మనుబోలు శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి జనసైనికులు కృషి చేయాలన్నారు. కష్టపడి పనిచేసి ప్రజల్లో మమేకమై రాజకీయంగా బలోపేతం కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం పార్టీలో చేరిన కొంతమందికి జనసేన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీకాంత్, నాయకులు ఎల్.సుధాకర్, పి.రవీంద్ర, పి.నరేష్ మిత్ర, జయప్రకాష్, మినాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాశక్తి-మైలవరం :** మైలవరంకు చెందిన తమ్మిశెట్టి శ్రీనివాసరావు సోమవారం ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు లంకలితీష్ మంగళవారం శీను కుటుంబాన్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రూ.5 వేలను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణం వద్దంటూ నిరసన

**ప్రజాశక్తి-జి.కొండూరు :**మండలంలోని చెవుటూరు గ్రామంలో హైస్కూల్ పక్కన ప్రహరీ గోడకు అనుకొని విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చేపట్టిన దిమ్మె నిర్మాణ పనులను నిలిపివేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థులు తరచూ ఆ మార్గంలో తిరుగుతుంటారని, ఆ సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మన్ పనులు నిలిపివేయాలని పాఠశాల ప్రాథమిక ఉపాధ్యాయునికి, విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేసినా విద్యుత్ శాఖ అధికారులు నిర్మాణం చేపట్టడం సరికాదన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దిమ్మె నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కోరారు.

## చెక్కు అందజేత

**ప్రజాశక్తి-వత్సవాయి**

కార్యకర్తల మరణం కుటుంబానికి శాపం కాకూడదన్న ఆలోచనతో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పించారని జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త పరచగాని రాములు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. ఆయన కుటుంబానికి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పంపించిన రూ.5 లక్షల చెక్కును సామినేని ఉదయభాను గ్రామంలోని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## రగ్బీ జిల్లా జట్టుకు ఎంపిక

**ప్రజాశక్తి-ఉంగుటూరు** : ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రగ్బీ కృష్ణాజిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుని సిహెచ్ .అనిత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి జట్టు కు క్రీడాకారుల ఎంపిక పోటీలు జరిగినట్లు చెప్పారు. ఈ పోటీలలో ఉంగుటూరు జిల్లా పరిషత్ పాఠశాల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఉమ్మడి కష్ణాజిల్లా జట్టుకు ఎంపికైనట్లు వివరించారు. రగ్బీ ఆటలో అండర్ 17 బాలుర విభాగంలో ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎస్ గణేష్, బాలికల విభాగంలో సిహెచ్ .విన్నీ, భవ్య శ్రీ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. అండర్ 14 బాలుర విభాగంలో 8వ తరగతి చదువుతున్న డి. చేతన్ సింహ, 9వ తరగతి చదువుతున్న డి.తనుష్ కుమార్, బాలికల విభాగంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న టీ ప్రవల్లిక బి రిషిత ఉమ్మడి కష్ణాజిల్లా జట్టుకు ఆయా విభాగాలలో ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని తెలిపారు. రగ్బీ జట్టుకు ఎంపికైన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుని క్రాంతిని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పులి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు అభినందించారు.

## రేషన్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించాలి

**ప్రజాశక్తి- మోపిదేవి** : ప్రభుత్వం 60 సంవత్సరాలు పైబడిన ఎవరైనా ఉంటే వారి ఇంటి వద్దకే వెళ్లి బియ్యం, ఇతర సరుకులు అందించాలని ప్రభుత్వం చెప్పినా మోపిదేవి మండలం పెదప్రోలులో మాత్రం అలా చేయడం లేదంటూ సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు డిప్యూటీ తహసిల్దార్ వాణిని ప్రశ్నించారు. మంగళవారం జరిగిన మోపిదేవి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో రేషన్ దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలను సర్పంచ్ రెవిన్యూ అధికారుల దష్టికి తీసుకువచ్చారు. బియ్యం ఇచ్చే సమయంలో తూకం సరిగా తీయడం లేదని, నేత గోని సంచి వేసి బియ్యం యిస్తున్నారని ఆరోపించారు. ఇదేమిటండి ప్రశ్నిస్తే మా ఇష్టం అలానే ఇస్తం... తీసుకుంటే తీసుకోండి లేదంటే పొండి అని బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. సామాన్య ప్రజలు ఏం చేయాలో తోచక ఆందోళన చెందుతున్నారని, అధికారులు రేషన్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

## వెంకన్నను దర్శించుకున్న ఇస్రో శాస్త్రవేత్త

**ప్రజాశక్తి- గుడ్లవల్లేరు** : మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారిని బెంగుళూరులో ఇస్రో సైంటిస్ట్ రాజా వి.ఎల్.ఎన్. శ్రీధర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించి స్వామివారి చిత్ర పటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. తొలుత ఆయన కుటుంబం పేరిట స్వామి వారికి వేద పండితులు ప్రత్యేక పూజలను చేశారు.

# తడి,పొడి చెత్తపై అవగాహన కల్పించాలి : డిపిఒ

**ప్రజాశక్తి-చల్లపల్లి** : ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్త వేరువేరుగా అందించేలా సిఆర్పిలు గ్రామాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కృష్ణా జిల్లా పంచాయతీ అధికారిణి ఓకే అడుకుమారి సూచించారు. చల్లపల్లి సంపద తయారీ కేంద్రం ఆవరణలో డ్వాక్రా గ్రూపుల నుండి ఎంపికైన రిసోర్స్ పర్సన్కు మంగళవారం అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిపిఓ మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ ప్రణాళికాయం తంగా జరగాలనన్నారు. ఈ విధానం పై రిసోర్స్ పర్సన్ కు అవగాహన కల్పించారు. తడి చెత్త పొడి చెత్త సంపద తయారీ ల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఘంటసాల, చల్లపల్లి, మచిలీపట్నం, గూడూరు, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలకు చెందిన 66 మంది సీఆర్పీలు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిఎల్పిఓ ఎండి రజముల్లా, ఇన్చార్జ్ ఎంపీడీవో లతావుల్లా, డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్. ఉమామహేశ్వరరావు, చల్లపల్లి ఈవో పీవీ మాదేంద్రరావు, కరఅగ్రహారం ఈవో కే నరసింహారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిపిఒ అరుణ

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

## పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**ప్రజాశక్తి-మోపిదేవి** : మహాత్మాగాంధీ ప్రభావంతో కొనసాగుతున్న గ్రామం కోసూరువారిపాలెం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మోపిదేవి మండలంలో విస్తృతంగా పర్య టించి అభివృద్ధి పనులు ప్రారంభించారు. నాగాయ తిప్పలో ఉపాధి నిధులు రూ.43.60 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయం, కోసూరువారి పాలెంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన నూతన రైతు సేవా కేంద్రం ప్రారంభించారు. ఉపాధి నిధులు రూ.30 లక్షలు, రాజ్యసభ సభ్యునిగా మోపిదేవి వెంకటరమణ ఎంపీ లాడ్స్ నిధులు రూ.5లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు రూ.3.50 లక్షలు కలిపి, రూ.38.50లక్షలతో నిర్మించిన మూడు నూతన సీసీ రోడ్లు ప్రారంభించారు. గ్రామంలోని మండలి వెంకట కష్ణారావు విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఘనంగా నివాళులు అర్పించారు. కోసూరు గోపాలకష్ణ మూర్తి (ఖద్దరు గాంధీ) - లక్ష్మీ కాంతమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు కోసూరు అంజియ్య, వెంకటేశ్వరరావు, రవీంద్రరావు (రవి) రూ.లక్ష విలువైన మార్చురీ బాక్సును ఎమ్మెల్యే చేతులమీదుగా గ్రామ పంచాయతీకి అప్పగించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుకు సబ్సిడీపై డ్రోన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, సర్పంచులు కోసూరు అనూష, గరికపాటి వెంకటేశ్వరరావు (బుల్లిబాబు), దిడ్ల జానకీ రాంబాబు, పాల్గొన్నారు.

## మండల స్థాయి ఆటల పోటీలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి బాలబాలికల ఆటల పోటీలు అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏడ మైదానంలో ఉత్సాహ బరితంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు మచిలీపట్నం డివిజన్ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని మండల క్రీడా చైర్మన్ శ్రీకాంత్ తెలిపారు. ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యా యులు కే సుజాత ప్రారంభించగా కబడ్డీ విజేతలుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కో కో షటిల్ బ్యాట్మెంటన్ విజేతలుగా జిల్లా పరిషత్ హై స్కూల్ నిల్చాయి. ఈ పోటీలను పిడి శ్రీకాంత్, ఉదయ్ కుమార్, ఆంజనేయులు నిర్వహించారు.

## పుస్తకాలు పంపిణీ

**ప్రజాశక్తి-గన్నవరం** : వికలాంగులను ఆదుకో వడం మన బాధ్యత అనే గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వర రావు అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో మంగళవారం రాష్ట్ర ఆరోగ్య వైద్య కుటుంబ శాఖ మంత్రి సత్య కుమార్ జన్మదినోత్స వేడుకలను శేషు కుమార్ ఘనంగా నిర్వహించారు. సౌజన్య మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్,సెక్రటరీ రజిత వెంకట్ జీవితాన్ని పణంగా మానసిక వికలాంగులకు సేవ చేయడం గొప్ప విషయం అన్నారు. అనంతరం స్పందన బాలలకు పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్లు, పండ్లు, మిఠాయిలు పంచారు. నిడమర్తి నాగేశ్వరరావు, మొర్ల మహీధర్ ,సి.హెచ్ రాజేష్,కొల్లి సురేష్, బాజీ పాల్గొన్నారు.

## వర్లపై వ్యాఖ్యలకు ఖండన

**ప్రజాశక్తి-పామర్రు** : మాజీ శాసనసభ్యుడు కైలే అనిల్ కుమార్ తన ఉనికిని కాపాడుకోవడానికి దిగజారి విలువలు లేని రాజకీయం చేస్తున్నారని పామర్రు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాపై కైలే అనిల్కుమార్ అసత్యఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఆయన చేసిన అవినీతిని ప్రస్తుత ఎమ్మెల్యే మీద రుద్దుతున్నారని అన్నారు. గొల్వేపల్లి, కాజా గ్రామాలలో చట్టపరంగా నేరం చేసిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుంటే దాన్ని ఎమ్మెల్యే వర్లకు అంటగడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా గత 15 నెలలుగా చేస్తున్న అభివద్ధిని, ఆయన నిజాయితీని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎంఎల్ఎ వర్ల ఇప్పటికీ అద్దె ఇంట్లో నివసిస్తుంటే కైలే మాత్రం అవినీతి సంపాదనతో పామర్రులో మూడంతస్తుల విలాసం వంతమైన భవనం, హైదరాబాదులో గెస్ట్ హౌస్ కట్టుకోలేదా అని ప్రశ్నించారు. కష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జిల్లా టిడిపి ప్రచార కార్యదర్శి చాట్ల పెద్ద రమేష్, పామూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ జన్ను శోభన్ బాబు పాల్గొన్నారు.

## రక్తదానం

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్** : మచిలీపట్నంలో పోలీసు కానిస్టేబుల్గా పని చేస్తున్న పరసా స్వామికి గుండె సంబంధిత సమస్య తలెత్తడంతో వైద్యుల సూచన మేరకు అత్యవసరంగా ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని అందుకు నలుగురు రక్త దాతలు అవసరం అని చెప్పడంతో వారి కుటుంబ సభ్యులు మైత్రి ఫౌండేషన్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన మైత్రీ ఫౌండేషన్ కార్యదర్శి దైవపు రాధాకష్ణ, సభ్యులు గుండు కిరణ్,కొడాలి శివకష్ణ,గోళ్ళ ఆదిశేషు లు విజయవాడ రమేష్ హాస్పిటల్కి వెళ్ళి రక్తదానం చేశారు.

## బదిలీపై వెళ్తున్న వైద్య సిబ్బందికి సన్మానం

**ప్రజాశక్తి-చల్లపల్లి** : చల్లపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న డాక్టర్ డి ఉమా మహేష్, డాక్టర్ సిహెచ్ ఉమా చౌదరి, స్టాఫ్ నర్స్ వరిగంజి ఎల్లమ్మ లను మంగళవారం ఆసుపత్రి ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఆసుపత్రి సూపర్ డైనెన్స్ డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, ఆసుపత్రి అభివద్ధి కమిటీ డైరెక్టర్ వరదా హరగోపాల్ ఆధ్వర్యంలో వైద్యులు సిబ్బంది బదిలీపై వెళుతున్న వైద్యులను ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అవినాష్, డాక్టర్ వంశీ, డాక్టర్ గౌతమ్, డాక్టర్ దుర్గా శైలజ పాల్గొన్నారు.

## జగన్ ఫొటోతో సర్టిఫికెట్ జారీ




**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్** : మచిలీపట్నం మండలం తాళ్లపాలెం సచివాలయంలో మాజీ సీఎం జగన్ ఫోటోతో ఇన్కమ్ సర్టిఫికేట్ జారీ చేయడం తీవ్ర చర్చనీయా ంశమైంది. ప్రభుత్వం మారినా రాష్ట్రంలో అక్కడక్కడ జగన్ ఫోటోలతో కూడిన సర్టిఫికేట్లు జారీ అవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల గుంటూరులో జగన్ ఫోటోతో సచివాలయ సిబ్బంది సర్టిఫికేట్ జారీ చేయడాన్ని మరువక ముందే బందరు మండలం తాళ్లపాలెం సచివాలయంలో జగన్ ఫోటోతో సర్టిఫికేట్ జారీ విమర్శలకు తావిస్తోంది.

## చెస్ పోటీల్లో స్టేడియం క్రీడాకారుల ప్రతిభ

**ప్రజాశక్తి - గుడివాడ** : ఎన్టిఆర్ స్టేడియం క్రీడాకారులు ఇటీవల జరిగిన అండర్ - 20 ఓపెన్ చెస్ పోటిలలో పలువురు విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివా సరావు తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో చెస్ పోటిలలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కమిటి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో లేబరేటరీ ప్రారంభం

**ప్రజాశక్తి-పమిడిముక్కల** : విద్యార్థులు మూఢ నమ్మకాలపై విశ్వాసం ఉంచకుండా సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మంగళవారం పమిడిముక్కల మండలంలోని తాడంకి ఉన్నత పాఠశాలలో 14 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన కెమిస్ట్రీ లేబరేటరీ ఆయన ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తాడంకి పాఠశాల అభివద్ధి కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యా యులు ఎలమంచిలి శివ నాగప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, గురజాడ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ, మర్రివాడ తెలుగుదేశం పార్టీ నాయ కులు యార్లగడ్డ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరించొద్దని వినతి

**ప్రజాశక్తి-ఘంటసాల** : మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ, ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఘంటసాల తహసిల్దార్కు మంగళవారం వినతిపత్రం అంద జేశారు. బిఎస్పి నాయకులు చందోలు జయపాలుడు, కొడాలి దేవా, బూరేపల్లి గంగాజలం, అవనిగడ్డ నియోజకవర్గ నాయకులు వెంకటేశ్వరరావు, బత్తుల బ్రహ్మం కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి కుళాయిలు పరిశీలన

**ప్రజాశక్తి-పమిడిముక్కల** : గ్రామీణ ప్రాంతాలలో నీటిసరఫరా, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత, క్లోరినేషన్లపై జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పమిడిముక్కల ఎంపిడిఒ సీతారామరాజు అన్నారు. మంగళవారం మండలంలోని గోపువానిపాలెంలో శిక్షణ పొందుతున్న ఆర్డబ్ల్యూఎస్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని అంగనవాడి కేంద్రం, పలుచోట్ల తాగునీటి కొళాయిలను పరిశీలించారు. గ్రామ సర్పంచ్ యార్లగడ్డ భూషయ్య, ఈఓపిఆర్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## 'వాహన మిత్ర' దరఖాస్తులు స్వీకరణ

**ప్రజాశక్తి-కంకిపాడు** : తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సాయం అందించేందుకు సొంత వాహనదారులైన ఆటో రిక్షా, మోటారు క్యాబ్/ మ్యాక్సీ డ్రైవర్ల నుంచి వాహనమిత్రకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు గ్రామ సచివాలయాల్లో వెల్ఫేర్ కార్యదర్శులకు అవసరమైన పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుడు రేషన్ కార్డు,ఆధార్ కార్డులు కలిగి ఉండవలెనని, ఏపీలో వాహన రిజిస్ట్రేషన్ కలిగి ఉండడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్ నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. ఒక కుటుంబం ఒక వాహనం కోసం మాత్రమే ప్రయోజనం పొందేందుకు అర్హులని తెలిపారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

• త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్**

మాదకద్రవ్యాలు, మద్యపానం వంటి వ్యసనాల నుండి సత్వరం కోలుకుని ప్రధాన జీవన స్రవంతిలో కలవాలని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. మాదకద్రవ్యాల వ్యసనానికి చికిత్స పొందిన తర్వాత పునరావాసం పొందిన వ్యక్తుల పట్ల వారి కుటుంబాలు కరుణ, సహనంతో వ్యవహరించాలని, వారు పిల్లల మాదిరిగానే ఉంటారని, సమాజంలో సజావుగా తిరిగి కలిసిపోవడానికి వారికి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్నలోని ఇండ్లాస్ శాంతివన్‌ను ఏర్పాటు చేసి 11 ఏళ్ల పూర్తయిన సందర్భంగా శాంతివన్‌ను త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి మంగళవారం సందర్శించారు. తొలిసారిగా నున్న వచ్చిన ఆయనకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, డైరెక్టర్లు డాక్టర్ ఇండ్ల రామ సుబ్బారెడ్డి, డాక్టర్ ఇండ్ల విశాల్ రెడ్డి, నున్న పిఎసిఎస్ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులతో గవర్నర్ సంభాషించారు. తరువాత 'మానసిక ఆరోగ్యం - వ్యసనం'పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. సదస్సులో గవర్నర్ ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ.. మానసిక రుగ్మతలు తరచుగా జీవసంబంధమైన కారకాల వల్లనే కాకుండా నిరుద్యోగం, ఒత్తిడి, పనులపై దష్టి

లేకపోవడం వల్ల కూడా సంభవిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ అర్థవంతమైన పనిలో పాల్గొనాలని తెలిపారు. రోగులకు వారి గతాన్ని పదే పదే గుర్తు చేయవద్దని, నిర్మాణాత్మక కార్యకలాపాలను చేపట్టేలా వారిని ప్రోత్సహించాలని ఆయన కుటుంబాలకు సూచించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ యువతను చెడగొడుతున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల సరఫరాపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రముఖ మనోరోగ వైద్యుడు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి ఇండ్ల శాంతివన్ దశాబ్ద కాలంగా వేలాది మంది రోగులకు సేవ చేస్తున్నారని గుర్తు చేసుకున్నారు. డాక్టర్ విశాల్ రెడ్డి మాట్లాడుతూ ఇండ్లాస్ శాంతివన్‌లో కౌన్సెలింగ్, పునరావాసం ద్వారా, అంకితభావంతో కూడిన సిబ్బంది మద్దతుతో చాలా మంది రోగులు సాధారణ జీవితానికి తిరిగి వస్తున్నారని తెలిపారు.

## అలరించిన సంగీత విభావరి

**ప్రజాశక్తి-విజయవాడ**

"కలిసి పాడుదాం" అనే కాన్సెప్ట్ తో స్థానిక గాంధీనగర్ ఆశిష్ స్టూడియోలో మంగళవారం రాత్రి సినీ సంగీత విభాగం జరిగింది. వృత్తి గాయకులు, ఔత్సాహిక కళాకారులు ఉత్సాహపూరితంగా పాల్గొన్నారు. ప్రముఖ గాయకుడు, నిర్వాహకుడు ఆర్.ఎల్.బాలాజీ కుమార్ నేతత్వంలో సాగిన ఈ కార్యక్రమంలో గాయనీ గాయకులు సీత, కనకదుర్గ, విశ్వనాథ్, వేణుగోపాల్, లక్ష్మీదుర్గ, రాంబాబు, అమల తదితరులు పాల్గొని సోలో, డ్యూయెట్ గీతాలు ఆహ్లాదకరంగా ఆలపించారు.

## నిరుద్యోగులకు వరం ఐబిఎం స్కిల్ బిల్డ్'

**ప్రజాశక్తి -విజయవాడ సిటీ**

ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నించే నిరుద్యోగులకు ఐబిఎం స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం వరం లాంటిదని స్కిల్ బిల్డ్ ట్రైనర్ నరేంద్ర అన్నారు. కెబిఎన్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ఐబిఎం స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం జరిగింది. రిసోర్స్ పర్సన్‌గా నరేంద్ర పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగం చేస్తున్న యువత కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి, చిన్న వ్యాపారులు, స్టార్టప్ స్థాపకుల అవకాశాలు మెరుగుపరచటానికి స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం ఎంతో ఉపయోగిస్తుందన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్, లీడర్‌షిప్, డిజైన్ థింకింగ్, క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వటానికి స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం ఉపయోగిస్తుందన్నారు. హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.వేంకటేశ్వర రావు, పి.ఎల్.రమేష్, విభాగాధిపతి రవీంద్ర పాల్గొన్నారు.

## ఎల్‌బిఆర్‌సిఇ అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రదానం

**ప్రజాశక్తి-మైలవరం :** స్థానిక లక్కిరెడ్డి బాల్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకులు శివనాగరాజు వల్లభునికి పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఇన్నోవాటివ్ అప్రోచ్చెస్ ఇన్ లాట్ ట్రైపింగ్ హెల్త్ కేర్ సిస్టమ్స్, హైబ్రిడ్ లెర్నింగ్, సెక్యూర్ ఫెడరేటెడ్ లెర్నింగ్ అండ్ అడ్వాన్స్‌డ్ యనోమాలి డి టెన్షన్ ఫర్ ఇంజన్స్‌డ్ పేటెంట్ కేర్ అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్‌డిని ప్రదానం చేశారు అన్నారు.

## ఇంద్రకీలాద్రిపై కొత్త అన్నదాన భవనం

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ :** ఇంద్రకీలాద్రిపై దసరాకు కొత్త అన్నదాన భవనం సిద్ధం చేస్తున్నామని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి మంగళవారం ట్వీట్ చేశారు. రూ.12 కోట్ల వ్యయంతో ఒకేసారి 1,200 మంది అన్నప్రసాదం స్వీకరించే విధంగా శాశ్వత భవనం నిర్మించామన్నారు. పనులు పూర్తైన నూతన భవనంలోనే దసరా ఉత్సవాలలో అన్నప్రసాదం స్వీకరించే ఏర్పాట్లు జరుగుతున్నందుకు సంతోషంగా ఉందని సుజనా ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## నూతన ఉత్పత్తులపై సోనీ ఇండియా ప్రచారం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

'అబ్ కుచ్ సినిమాటిక్ కర్తే హై' అంటూ ఆకట్టుకునే రీతిలో సోనీ ఇండియా కొత్త ప్రచార చిత్రాన్ని ఆవిష్కరించింది. ఈ ఆవిష్కరణ సందర్భంగా నగరంలోని సోనీ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ బిజినెస్ హెడ్ ముఖేష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ భారతదేశంలో తరతరాలుగా ప్రేమకథలను అందంగా ఒడిసిపట్టిన స్థానిక ఫోటో, వీడియో స్టూడియోలు.. దశాబ్దాలుగా, భారతదేశంలోని చిన్న పట్టణాలలో వివాహ వీడియోగ్రఫీని అదే చేతులతో రూపొందించారని అన్నారు. నూతన యుగపు కథ చెప్పే తీరును స్వీకరించమని వారిని ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ ప్రచారం కేవలం సాంకేతికత గురించి కాదు.. ఇది సంప్రదాయాన్ని గౌరవించడం, మార్పును స్వీకరించడం, ప్రతి ప్రేమకథకు దానికి అర్థమైన సినిమా అధ్యాయాన్ని ఇవ్వడం గురించి అని అన్నారు.

## గుండెపోటుతో డిగ్రీ విద్యార్థిని మృతి

**ప్రజాశక్తి- నందిగామ**

గుండెపోటుతో డిగ్రీ విద్యార్థిని మృతి చెందిన సంఘటన మంగళవారం నందిగామలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనాసాగరం గ్రామానికి చెందిన నాగలక్ష్మి (18) నందిగామలోని ఓ ప్రయివేటు కళాశాలలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. చదువుతోంది. సాయంత్రం 4:30 గంటల సమయంలో కళాశాల నుంచి స్నేహితురాళ్లతో కలిసి బయటకు వస్తూ ఒక్కసారిగా కళ్లు తిరిగి పడిపోయింది. వెంటనే ఆమెను ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. వైద్యులు పరీక్షించి మృదినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## 'అన్నదాత సుఖీభవ' కౌలు రైతులకూ అమలు చేయాలి

• ఎం హరిబాబు

**ప్రజాశక్తి-ఉయ్యూరు**

నూతన కౌలు చట్టం తీసుకురావాలని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20 వేల రూపాయలు వెంటనే కౌలు రైతులకు జమ చేయాలని కోరుతూ ఈనెల 22వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు విజయవాడ నుండి ఛలో అసెంబ్లీ ర్యాలీని జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఉయ్యూరు లోని శ్రామిక భవనంలో కౌలు రైతుల సదస్సుకు ఆయన హాజరయ్యి మాట్లాడుతూ నూతన కౌలు చట్టం తెస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి, తాము అధికారంలోకి రాగానే భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, కొత్త ముసాయిదా చట్టాన్ని తెస్తామని చెప్పి నేటికీ ముసాయిదా చట్టాన్ని అసెంబ్లీలో పెట్టి ఇంతవరకు ఆమోదించలేదన్నారు. ఈ నెల చివరిలో జరిగే అసెంబ్లీ

సమావేశంలో మాట్లాడుతున్న హరిబాబు

సమావేశాల్లో అయినా ముసాయిదా చట్టాన్ని చర్చించి, ఆమోదించి కొత్త చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ భూ యజమాని సంతకంతో పని లేకుండా షరతులు పెట్టకుండా కౌలు రైతులకు కూడా రూ.20 వేలు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి లక్ష్మణస్వామి కే శివ నాగేంద్రం, కౌలు రైతులు పాల్గొన్నారు.

## పని గంటలు పెంచే బిల్లు రద్దు చేయాలి

• బి సత్యబాబు

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ**

విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 37వ డివిజన్‌లో షిఫ్ట్ కార్మికుల గేట్ మీటింగ్ మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ సర్కిల్ వన్ గౌరవ అధ్యక్షులు, కార్పొరేటర్ బి సత్యబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మిక హక్కులను

కార్మికులతో మాట్లాడుతున్న బోయి సత్యబాబు

కాలరాస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 8 గంటల పని సమయాన్ని 12 గంటలకు పెంచే కార్మిక వ్యతిరేక బిల్లును ఈ నెల 18 నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తిరస్కరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమ పథకాలు నిలుపుదల చేసి కార్పొరేట్ కంపెనీలకు ప్రజల సంపదను ధారాధత్వం చేయడం అన్యాయమన్నారు. యూనియన్ నగర అధ్యక్షులు జ్యోతిబసు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఈ నెల 18 నుండి విజయవాడలో రిలే నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు. యూనియన్ పశ్చిమ నగర కార్యదర్శి వి సాంబలు మాట్లాడుతూ డిసెంబర్‌లో విశాఖలో జరగనున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేసేందుకు కార్మికులందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు శ్రీను, దుర్గారావు, వెంకటేశ్వరావు, దానియేలు, తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఏర్పాట్లు పరిశీలన

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ :** దసరా శరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కెనాల్ రోడ్, వినాయకుని గుడి, వన్ టౌన్ ప్రాంతాలు పర్యటించి దసరా వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. యాత్రికులకు తాగునీరు, క్యూలైన్ల వద్ద సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ, ఉచిత చెప్పుల స్టాండ్, మరుగుదొడ్ల పాయింట్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కెనాల్ రోడ్ల వద్ద పాడైపోయిన ఫెన్సింగ్ గమనించి త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.